


# మన జనప్రగతి

జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక

MJP NEWS TELUGU

సంపుటి : 6 | సంచిక : 97 | పేజీలు : 8 | వెల : రూ.2/- సోమవారం 04 మే 2026 | వైఎస్సార్ కడప

Circulated by Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool

## కక్ష్యలోకి భారత్ దృష్టి

- ప్రపంచంలోనే తొలి ఆప్టోసార్ ఉపగ్రహం
- భారత్‌లోని ప్రయివేటు సంస్థ నిర్మించిన అతిపెద్ద శాటిలైట్




## ఢిల్లీలో ఘోర అగ్నిప్రమాదం..

9 మంది మృతి.. నలుగురికి గాయాలు

ఏసీ పేలుడే కారణమని అనుమానం




## నేడే ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు..




## ఒప్పందం చేసుకోండి..లేకుంటే విపత్తే...

### - ట్రంప్ బెదిరింపులు

- దౌత్యమా..యుద్ధమా.. నిర్ణయించుకోవాల్సింది అమెరికానే : ఇరాన్
- కాల్పుల విరమణ ఉన్నప్పటికీ, యుద్ధం ముంచుకొచ్చే ప్రమాదం




**అమెరికా,మన జనప్రగతి మే 03:** అమెరికా, ఇరాన్‌ల మధ్య కాల్పుల విరమణ ఉన్నప్పటికీ, ఉద్రిక్తతలు ఏమాత్రం తగ్గడం లేదు. ఒకవేళ ఒప్పందం కుదరకపోతే, ఇరాన్‌పై మళ్లీ దాడి చేయవచ్చని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ స్పష్టంగా పేర్కొన్నారు. దీంతో పాటు మూడు కీలక అంశాలైన అణు కార్యక్రమం, హార్ముజ్ దిగ్బంధనం, భద్రతా హామీలు వంటి అంశాలపై ఇప్పటికీ ప్రతిష్టంభన కొనసాగుతోంది. మరోవైపు ట్రంప్ ను ఏమాత్రం నమ్మలేమని ఇరాన్ అంటోంది. సముద్రపు దొంగల్లాంటి వాళ్లమంటూ ప్రకటనతో కూడా ఇరాన్ మరింత అప్రమత్తమైంది. అందుకే మా వ్యూహాల్లో మేం ఉన్నామంటూ ప్రతిస్పందిస్తోంది. దీంతో యుద్ధం జరగవచ్చనే భయాన్ని రేకెత్తిస్తోంది. మిగతా2లో...

## నగల దుకాణంలో కాల్పులు




**కరీంనగర్ క్రైం,మన జనప్రగతి మే 03:** ప్రశాంతంగా ఉండే కరీంనగర్ నగరం ఆదివారం ఉదయం తుపాకీ మోతలతో ఉలిక్కిపడింది. కరీంనగర్‌లోని టూ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గల జ్యోతినగర్‌లోని పీఎంజే జ్యువెల్లరీ షాపును టార్గెట్ చేసిన ఐదుగురు దొంగల ముఠా తుపాకులతో దాడిచేసి బంగారు నగలను దోచుకెళ్లారు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన ఉద్యోగులపై కాల్పులు జరిపి సంచలనం సృష్టించింది. అత్యంత రద్దీగా ఉండే ప్రాంతంలో, అదికూడా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న పిఎంజె జ్యువెలరీ షోరూమ్‌లో దుండగులు జరిపిన భారీ దోపిడీ మిగతా2లో...

## రాష్ట్రంపై అల్పపీడన ద్రోణి ప్రభావం

రెండ్రోజులపాటు పలు జిల్లాల్లో వర్షాలు

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి



**హైదరాబాద్, మన జనప్రగతి మే 03:** గత కొన్ని రోజులుగా భానుడి భగభగలతో అల్లాడుతున్న రాష్ట్ర ప్రజలకు వాతావరణశాఖ చల్లని కబురు అందించింది. వాతావరణంలో సంభవిస్తున్న మార్పులతో ఎండల నుంచి తాత్కాలిక ఉపశమనం కలిగే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రానున్న 48 గంటలపాటు రాష్ట్రంలో అల్పపీడన ద్రోణి ప్రభావం మిగతా2లో...

## ఫీజు రీయింబర్స్‌మెంట్ రద్దుకు కుట్ర

- జీవో 7 అందుకోసమే..
- 14 లక్షల మంది విద్యార్థులకు వెన్నుపోటు
- వైఎస్ పథకాలకూ పాతరేస్తున్న సర్కారు
- విద్యార్థిలోకం గర్జిస్తే మంత్రులు రోడ్లపై తిరగరు
- రూ.10 వేల కోట్ల ఫీజు బకాయిలను విడుదల చేయాలి : సీఎం రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లేఖ




**హైదరాబాద్,మన జనప్రగతి మే 03:** రెండున్నరేండ్ల కాంగ్రెస్ అసమర్థ పాలనలో ఇప్పటికే విద్యావ్యవస్థను కుప్పకూలిందని బీఆర్ఎస్ వర్కింగ్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) విమర్శించారు. ఇప్పుడు ఏకంగా ఉన్నత చదువులకు నిరుపేదలను పూర్తిగా దూరం చేసేలా విద్యార్థులకు వెన్నుపోటు పొడుస్తారా?అని ప్రశ్నించారు. రాష్ట్రంలోని 14 లక్షల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులకు కొండంత అండగా నిలిచే ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని రద్దు చేసే కుట్ర భయంకరమైనదని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం జీవో నెంబర్ ఏడును తెచ్చిందని విమర్శించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డికి కేటీఆర్ ఆదివారం లేఖ రాశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని పాతరేసేందుకు చేస్తున్న కుటిల ఎత్తుగడ అని తెలంగాణ సమాజానికి అర్థమైపోయిందని పేర్కొన్నారు. ఈ జీఓ వచ్చిన క్షణం నుంచి విద్యార్థులకే కాదు, లక్షలాది మంది నిరుపేద తల్లిదండ్రులకు కూడా కంటి మీద కునుకు కరువైందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యాశాఖను విధ్వంసం చేసేందుకే ఆ శాఖను పర్యవేక్షిస్తున్నారా?అని సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. కేసీఆర్ స్కీంలనే కాకుండా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన మిగతా2లో...



## ప్రశాంతంగా నీట్

- జూన్ మొదటి వారంలో ఫలితాలు?
- దేశవ్యాప్తంగా 22.7 లక్షల మంది హాజరు

**హైదరాబాద్,మన జనప్రగతి మే 03:** దేశంలోని ప్రభుత్వ, ప్రయివేటు మెడికల్ కాలేజీల్లో ఎంబీబీఎస్, బీడీఎస్‌తోపాటు ఇతర మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష (నీట్) యూజీ-2026 మిగతా2లో...

## అర్హతే కొలమానం.. రాజకీయాలకు తావులేదు

త్వరలోనే రెండో విడత 'ఇందిరమ్మ' ఇండ్ల మంజూరు : ప్రజాదర్బార్‌లో మంత్రి పొంగులేటి భరోసా




## పోలీసులు నిందితులను పట్టుకుంటారనే నమ్మకం నాకు ఉంది: బండి



మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి...
తెలుగు దినపత్రిక
04 -05-2026

# ఒప్పందం చేసుకోండి..లేకుంటే విపత్తే...

(మొదటి పేజీ తరువాయి)

**ఇరాన్ బలహీనం, ఒప్పందం తప్పనిసరి** ప్రతి వారం కొత్త సవరణలతో ప్రతిపాదనలు వస్తున్నా, ఏవీ ఆమోదం పొందడం లేదు. ఇరాన్ ఒకప్పుడు ఉన్నంత బలంగా ఇప్పుడు లేదని ట్రంప్ అంటున్నారు. ఆయన ప్రకారం, వారికి ఒప్పందం కావాలి. వారు పూర్తిగా బలహీనపడ్డారు. తమ నాయకుడు ఎవరో కూడా వారికి అర్థం కావడం లేదు. వారు నిస్సహాయులు. అని యూఎస్ అధ్యక్షుడు పేర్కొంటున్నారు. ఒప్పందం కుదరకపోతే ఏమి జరుగుతుందనేదే అతిపెద్ద ప్రశ్న. సైనిక చర్య ఒక ప్రత్యామ్నాయం అని ట్రంప్ స్పష్టంగా పేర్కొన్నారు."నేను ఇప్పుడే చెప్పలేను, కానీ వారు తప్పుడు నిర్ణయం తీసుకుంటే, అది సాధ్యమే" అని ఆయన అన్నారు. అమెరికా దాడి చేసే అవకాశాన్ని తెరిచి ఉంచుకుంటోందని ఇది స్పష్టంగా సూచిస్తోంది. ఇదిలా ఉండగా, హోర్ముజ్ జలసంధిపై ఉద్రిక్తతలు తీవ్రమవుతూనే ఉన్నాయి. అమెరికా దిగ్బంధనం ఇరాన్ ఆర్థిక పరిస్థితిపై ప్రభావం చూపింది. **సైనిక చర్యకు అవకాశం ఉంది : ట్రంప్** ఇరాన్‌పై సైనిక చర్యకు అవకాశం ఉన్నదని ట్రంప్ సూచనప్రాయంగా చెప్పారు. 'వారి ప్రవర్తన సరిగా లేకపోతే, వారు చెడ్డ పని చేస్తే ఏం చేయాలో చేస్తాం.

సైనిక చర్యకు అవకాశం ఉంది కచ్చితంగా' అని ఆయన ఫ్లోరిడాలో తెలిపారు. కాగా ఇరాన్‌పై యుద్ధం చేయడానికి తనకు కాంగ్రెస్ అనుమతి అవసరం లేదని ట్రంప్ స్పష్టం చేశారు. అమెరికా చట్టం ప్రకారం సైనిక చర్య చేపట్టాలంటే దేశాధ్యక్షుడికి ప్రతినిధిసభ అనుమతి తప్పనిసరి. అయితే ట్రంప్ తాజాగా కాంగ్రెస్ సభ్యులకు లేఖ రాస్తూ యుద్ధ అధికారాల చట్టానికి తాను కట్టుబడి ఉండాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పారు. ఇరాన్‌తో కుదుర్చుకున్న కాల్పుల విరమణ ఒప్పందం ఏప్రిల్ 7వ తేదీ నుంచి కొనసాగుతోందని, కాబట్టి ఫిబ్రవరి 28న ప్రారంభమైన శత్రుత్వం ముగిసిందని గుర్తు చేశారు. ఇదిలావుండగా హోర్ముజ్ జలసంధి మీదుగా ప్రయాణించేందుకు ఇరాన్‌కు వ్యక్తులు కానీ, కంపెనీలు కానీ టోల్ చెల్లిస్తే తమ ఆంక్షలను ఉల్లంఘించినట్లు అవుతుందని అమెరికా ఆర్థిక శాఖ ఓ నోటీసులో హెచ్చరించింది. **అమెరికా దిగ్బంధాన్ని తప్పించుకున్న ఇరాన్ సూపర్ ట్యాంకర్** జాతీయ ఇరాన్ ట్యాంకర్ కంపెనీ (ఎన్ఐటీసీ)కి చెందిన అతి పెద్ద ముడి చమురు రవాణా నౌక సూపర్‌ట్యాంకర్ అమెరికా దిగ్బంధాన్ని దాటుకొని ఆసియా -- పసిఫిక్ ప్రాంతంలోకి విజయవంతంగా ప్రవేశించింది. ఈ నౌకలో 1.9 మిలియన్ బ్యారల్స్ ముడి చమురు ఉంది. ఈ ట్యాంకర్ ప్రస్తుతం ఇండొనేషియాలోని లాంబక్ జలసంధి మీదుగా రియావ్రూ ద్వీపసమూహం వైపు ప్రయాణిస్తోంది. ఈ నౌక వారం రోజుల క్రితం శ్రీలంక తీరంలో కన్పించిందని ట్యాంకర్ ట్రాకర్స్.కామ్ తెలిపింది. కనీసం 52 నౌకలు అమెరికా దిగ్బంధాన్ని విజయవంతంగా ఉల్లంఘించాయని ఇరాన్ ప్రభుత్వ మీడియా గత నెల 29న తెలియజేసింది. **నేర స్వభావాన్ని అంగీకరించారు : ట్రంప్ 'సముద్ర దొంగతనం' వ్యాఖ్యపై ఇరాన్** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తన నేర స్వభావాన్ని నేరుగానే అంగీకరించారని ఇరాన్ తెలిపింది. ఇరాన్ నౌకలపై అమెరికా నౌకాదళ చర్యలను ట్రంప్ 'సముద్ర దొంగతనం'తో పోల్చారు. దీనిపై ఇరాన్ ఘాటుగా స్పందిస్తూ ఈ విషయంలో ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకోవాలని కోరింది. సముద్రంలో చట్టవిరుద్ధ ప్రవర్తనను ట్రంప్ బహిరంగంగానే సమర్థిస్తున్నారని ఆయన వ్యాఖ్యలు సూచిస్తున్నాయని ఇరాన్ విదేశాంగ ప్రతినిధి ఇస్మాయిల్ బాఘై విమర్శించారు. 'ఇరాన్ నౌకలను చట్టవిరుద్ధంగా స్వాధీనం చేసుకోవడాన్ని సముద్ర దొంగతనంగా ట్రంప్ బహిరంగంగానే అభివర్ణించారు. అంటే తాము సముద్ర దొంగల మాదిరిగా ప్రవర్తిస్తున్నామని ఆయన చెబుతున్నారు. ఇక్క మాట తూలడమంటూ ఏమీ లేదు. వారి చర్యలు అంతర్జాతీయ సముద్రయాన నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయి. ఇది వారి నేర స్వభావాన్ని బాహాటంగానే బయటపెడుతోంది. అంతర్జాతీయ సమాజం, ఐరాస సభ్య దేశాలు, ఐరాస సెక్రటరీ జనరల్ జోక్యం చేసుకొని ట్రంప్ చర్యలను ఖండించాలి' అని ఆయన అన్నారు. అంతకుముందు ట్రంప్ మాట్లాడుతూ 'మేము నౌకలను స్వాధీనం చేసుకున్నాం. సరకు రవాణా నౌకలను స్వాధీనం చేసుకున్నాం. ఇది చాలా లాభదాయకమైన వ్యాపారం. మేము సముద్రపు దొంగల వంటివారం. కానీ మేము ఆటలు ఆడం' అని చెప్పారు. **ఇరాన్ తాజా ప్రతిపాదనలో ఏముంది?** అమెరికాకు పాకిస్తాన్ ద్వారా ఇరాన్ 14 సూత్రాల శాంతి ప్రతిపాదనను పంపిందని టెహ్రాన్ వార్తా సంస్థలు తస్నిమ్, ఫార్స్ అంతకుముందు తెలియజేశాయి. ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని పూర్తిగా నిలిపివేసే వరకూ ఒప్పందం కుదుర్చుకునే ప్రశ్నే లేదని ట్రంప్ ఇప్పటికే అనేక సందర్భాలలో స్పష్టం చేశారు. ఇరాన్ తాజా ప్రతిపాదన ప్రకారం...ఇరాన్ పరిసర ప్రాంతాల నుంచి అమెరికా దళాలు వైదొలగాలి. హోర్ముజ్ జలసంధి దిగ్బంధాన్ని తొలగించాలి. ఇరాన్ ఆస్తులపై ఫ్రీజింగ్‌ను తొలగించాలి. యుద్ధంలో జరిగిన నష్టానికి పరిహారం చెల్లించాలి. హోర్ముజ్ జలసంధిపై నియంత్రణకు సంబంధించి కొత్తగా ఓ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి.రెండు నెలల పాటు కాల్పుల విరమణను కొనసాగించాలని అమెరికా ప్రతిపాదించగా అందుకు ఇరాన్ ఇష్టపడడం లేదు. అన్ని కీలక అంశాలను 30 రోజుల్లో పరిష్కరించుకోవాలని పట్టుబడుతోంది. ముఖ్యంగా మధ్యప్రాచ్యంలో భద్రత, ఆర్థిక అంశాలపై ఇరాన్ దృష్టి పెట్టింది. అమెరికా -- ఇజ్రాయిల్ దాడుల కారణంగా జరిగిన నష్టానికి పరిహారం చెల్లించాలని ఇరాన్ మొదటి నుంచీ కోరుతూనే ఉంది.

# నగల దుకాణంలో కాల్పులు

(మొదటి పేజీ తరువాయి)

స్థానికంగా కలకలం రేపుతోంది.దోపిడీ సమయంలో అడ్డుకోబోయిన కమల్, ముస్తాక్, రాజేష్, మధుకర్ అనే నలుగురు ఉద్యోగులపై దుండగులు కాల్పులు జరిపారు. తుపాకీ గాయాలకు గురైన బాధితులను వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఘటనపై సమాచారం అందుకున్న కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. క్లూస్ టీమ్ వేలిముద్రలు, బుల్లెట్లు, మ్యాగ్జిన్ స్వాధీనం చేసుకున్నారు. సీసీ టీవీ ఫు టేజీ ఆధారంగా నిందితుల ఫొటోలను విడుదల చేసి ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు.నిందితులు తెలుగు, హిందీ మాట్లాడినట్లు తెలిసి నార్త్ ఇండియా ముఠా కోణంలో దర్యాప్తు సాగుతోంది. ఈ ఘటనతో పోలీసులు ఉమ్మడి జిల్లాలో హై అలెర్ట్ ప్రకటించి ప్రధాన రహదారులపై చెక్‌పోస్టులు ఏర్పాటుచేశారు. కేంద్రమంత్రి బండి సంజయ్, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌లు సంఘటనా స్థలాన్ని సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఈ ఘటన గతంలో చొప్పదండి ఎస్బీఐ బ్యాంకులో జరిగిన సంచలన దోపిడీని గుర్తుకుతెస్తున్నది.ఈ దోపిడీలో నిందితులు కనీసం ముఖాలకు మాస్కులు కూడా ధరించకుండా బహిరంగంగానే ఆయుధాలతో షోరూమ్‌లోకి ప్రవేశించారు. ఉదయం 11 గంటల సమయంలో జనం రద్దీ ఉన్నా భయం లే కుండా వ్యవహరించడం వారి తెగింపునకు నిదర్శనంగా కనిపిస్తోం ది. దుండగులు కేవలం సాధారణ దొంగల్లా కాకుండా, శిక్షణ పొం దిన నేరస్థుల్లా వ్యవహరించారు. తుపాకులు చూపి సిబ్బందిని భయభ్రాంతులకు గురిచేసి నగదు, బంగారంతో పరారయ్యారు. **రంగంలోకి ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి** తీవ్రత దృష్ట్యా మల్టీజోన్- 1 ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి, ఐపీఎస్ కరీంనగర్‌లో స్వయంగా పర్యటించారు. కరీంనగర్ సీపీ గౌస్ ఆలం, ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఐజీపీ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఫోరెన్సిక్ ఆధారాలు, సీసీ టీవీ పుటేజీని విశ్లేషించి, దర్యాప్తు పురోగతిపై అధికారులకు కీలక ఆదేశాలు జారీచేశారు. అనంతరం ఆసుపత్రికి వెళ్లిన ఐజీపీ, చికిత్స పొందుతున్న ఉద్యోగులను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశిస్తూనే, నేరస్థులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని బాధితులకు భరోసా ఇచ్చారు. **నిఘా వైఫల్యమా? ఉగ్రవాద కోణమా?** నగరం నడిబొడ్డున, కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ ఆఫీస్ దగ్గరగా ఉండగా వీవీఐపీల కదలికలు ఎక్కువగా ఉండేచోట ఇంతటి సాహసానికి నేరస్థులు ఒడిగట్టడం భద్రతా వ్యవస్థలోని లోపాలను వేలెత్తి చూపుతోంది. గతంలో చొప్పదండి ఎస్బీఐ బ్యాంకులో జరిగిన రూ.40 లక్షల దోపిడీ కేసులో నిందితులు పశ్చిమబెంగాల్‌లో జరిగిన బాంబుబ్లాస్ట్‌లో మరణించగా వారి దగ్గర ఉన్న నగదు చొప్పదండి ఎస్బీఐ బ్యాంకులో దోపిడీ చేసిన నగదుగా నిర్ధారించారు, కాగా సదరు నేరస్థులకు ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు ఉన్నట్లు తేలింది. ఇప్పుడు జరిగిన పీఎంజే దోపిడీ శైలి కూడా దానికి దగ్గరగా ఉండటంతో, మళ్లీ అంతర్రాష్ట్ర 'టెర్రర్ మాడ్యూల్స్' జిల్లాలోకి ప్రవేశించాయా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. **ఇంటెలిజెన్స్ ఫెయిల్యూర్?** నిందితులు ఆయుధాలతో బైక్‌లపై నగరం నడిబొడ్డున తిరుగుతున్నా ఇంటెలిజెన్స్ పసిగట్టలేకపోవడం గమనార్హం. నిందితులు మారణాయుధాలతో ఉన్నందు న ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. సీసీ టీవీ పుటేజీలో కనిపిస్తున్న ముఖాలను బట్టి ఎవరైనా గుర్తిస్తే వెంటనే సమాచారం కోసం డయల్ 100, 8712670744, 8712670745 నెంబర్లకు ఫోన్‌చేసి పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# అర్హతే కొలమానం.. రాజకీయాలకు తావులేదు

- త్వరలోనే రెండో విడత 'ఇందిరమ్మ' ఇండ్ల మంజూరు :
- ప్రజాదర్బార్‌లో మంత్రి పొంగులేటి భరోసా

**కూసుమంచి,మన జనప్రగతి మే 03:** ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, అధికారులే నేరుగా ప్రజల వద్దకు వచ్చి అర్జీలు స్వీకరించి పరిష్కరించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం కూసుమంచిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన 'ప్రజా దర్బార్'లో ఆయన పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి పారదర్శక పాలనను ప్రజల గడప వద్దకే తీసుకెళ్తున్నామని, ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కార దిశగా తక్షణ చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. పాలేరు నియోజకవర్గంలో ప్రతి మండలాన్ని క్లస్టర్లుగా విభజించి నిర్వహిస్తున్న ఈ ప్రజా దర్బార్లలో అందిన ప్రతి న్యాయబద్ధమైన దరఖాస్తును రాజకీయ పార్టీలకు అతీతంగా పరిష్కరిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.

సాదా బైనామా, నిషేధిత జాబితా , భూమి రికార్డుల వంటి దీర్ఘకాలిక సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ న్యాయం చేయడమే తమ ప్రభుత్వ బాధ్యతని, ఇందులో ఎలాంటి జాప్యానికి తావులేదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ప్రతి సోమవారం ఇళ్ల నిర్మాణ నిధులను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తోందని, మే నెలాఖరు నాటికి రెండో దశ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని ప్రకటించారు. వడ్లు, మొక్కజొన్న పంటలను మద్దతు ధరకే కొనుగోలు చేస్తున్నామని, వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నా మని తెలిపారు. మే 5 నుంచి 7 వరకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు నిందితులను పట్టుకుంటారనే నమ్మకం నాకు ఉంది: బండి



**హైదరాబాద్,మన జనప్రగతి మే 03:** పథకం ప్రకారమే ఈ దొంగతనం జరిగిందని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపించారు. సమాచారం తెలియగానే తాను ఇక్కడికు వచ్చానని అన్నారు. కరీంనగర్ పిఎంజె షాపులో కాల్పుల కలకలం రేపిన ఘటనపై స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. చోరీ ఘటనపై సిపి గౌస్ ఆలంను అడిగి తెలుసుకుంటున్నామని, పోలీసులు విచారణ ప్రారంభించారని తెలియజేశారు. గాయపడిన వారికి చికిత్స అందిస్తున్నారని, కొందరిని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలిస్తున్నారని అన్నారు. నిందితులు తెలుగు, హిందీ మాట్లాడుతున్నట్టు తెలిసిందని, మొత్తం ఐదుగురు వచ్చినట్టు తెలుస్తోందని అన్నారు. క్లూస్ టీమ్ వివరాలు తీసుకుంటున్నారని, నిందితులను తప్పకుండా పట్టుకుంటారన్న నమ్మకం తనకు ఉందని బండి సంజయ్ పేర్కొన్నారు.

# కక్ష్యలోకి భారత్ దృష్టి

**కాలిఫోర్నియా,మన జనప్రగతి మే 03:** బెంగళూరుకు చెందిన అంతరిక్ష అంకుర సంస్థ గెలాక్సీఐ పంపించిన 'దృష్టి' ఉపగ్రహం నింగిలోకి దూసుకెళ్లింది. కాలిఫోర్నియాలోని ప్రయోగ కేంద్రం నుంచి ఫాల్కన్-9 రాకెట్ సాయంతో విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టినట్లు గెలాక్సీఐ వెల్లడించింది. ఇది ప్రపంచంలో ఆప్టో-సార్ సాంకేతిక కలిగిన మొట్టమొదటి ఉపగ్రహమని పేర్కొంది. భూ పరిశీలన సాంకేతికత పరిజ్ఞానంలో ఇది కీలక మైలురాయి అని తెలిపింది. "190 కిలోల బరువున్న ఈ ఉపగ్రహం.. భారత్‌లోని ప్రయివేటు సంస్థ కక్ష్యలోకి భారత్ దృష్టి నిర్మించిన శాటిలైట్లలో అతిపెద్దది. 1.5 మీటర్ల రిజల్యూషన్‌తో చిత్రాలను అందిస్తుంది. ఆప్టో-సార్ టెక్నాలజీతో ఇది పనిచేస్తుంది. ఎలక్ట్రో ఆప్టికల్ (ఈఓ), సింథటిక్ ఎపెర్చర్ రాడార్ (ఎస్ఏఆర్) సెన్సర్లతో కలిపి పరిశీలనలు సాగిస్తుంది. అన్నిరకాల వాతావరణ పరిస్థితుల్లో.. పగలు, రాత్రి తేడా లేకుండా భూమిని నిరంతరం పరిశీలించే సామర్థ్యం దీని సొంతం" అని గెలాక్సీఐ పేర్కొంది. గెలాక్సీఐ చేపట్టిన దృష్టి ఉపగ్రహం విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టడం పట్ల ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. భారత అంతరిక్ష పరిశోధనల్లో ఇదో కీలక విజయంగా నిలుస్తుందన్నారు. దేశ పురోగతి, ఆవిష్కరణల పట్ల యువత అభిరుచికి ఇదో నిదర్శనమన్నారు.

# ఢిల్లీలో ఘోర అగ్ని ప్రమాదం..

**న్యూఢిల్లీ, మన జనప్రగతి మే 03:** ఢిల్లీలోని వివేక్ విహార్‌లో ఆదివారం తెల్లవారుజామున ఒక నాలుగు అంతస్తుల భవనంలో మంటలు చెలరేగి తొమ్మిది మంది మరణించగా మరో నలుగురు గాయపడ్డారు. ఏసీ పేలుడు కారణంగా మంటలు చెలరేగి ఉండవచ్చని ప్రాథమిక ఆధారాలను బట్టి తెలుస్తున్నది. అగ్నిప్రమాదం గురించి తెలిసిన వెంటనే 12 అగ్నిమాపక శకటాలు అక్కడకు చేరుకుని మంటలను ఆర్పివేశాయి. మరణించిన తొమ్మిది మందిలో ఐదు మృతదేహాలు భవనంలోని రెండవ అంతస్తులో లభించాయి. మరో మూడు మృతదేహాలు మెట్ల పైన లభించాయి. మరో వ్యక్తి మృతదేహం మొదటి అంతస్తులో లభించింది.మృతులలో ఏడాది వయసున్న బాలుడు కూడా ఉన్నాడు. నలుగురు పురుషులు, నలుగురు మహిళలు, ఒక చిన్నారి మరణించినట్లు పోలీసులు తెలిపారు. డజను మందికిపైగా భవన నివాసితులను రక్షించినట్లు సహాయక సిబ్బంది చెప్పారు. భవనంలోని రెండు, మూడు, నాలుగవ అంతస్తులకు మంటలు వ్యాపించినట్లు పోలీసులు చెప్పారు.

# నేడే ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు..

**హైదరాబాద్ మన జనప్రగతి మే 03:** దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపుతున్న 2026 అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ప్రక్రియకు రంగం సిద్ధమైంది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లోని మొత్తం 824 నియోజకవర్గాల్లో నమోదైన ఓట్ల లెక్కింపు మే 4వ తేదీ సోమవారం రోజు ఉదయం 8 గంటల నుంచి ప్రారంభం కానుంది. సాయంత్రం 4 గంటల కల్లా ఏ రాష్ట్రంలో ఎవరిది గెలుపనేది పూర్తిగా తెలిసిపోతుంది. తొలి గంటలో పోస్టల్ బ్యాలెట్లను లెక్కిస్తారు. ఆ తర్వాత ఈవీఎంల లెక్కింపు మొదలవుతుంది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలు రాష్ట్రాల వారీగా భిన్నంగా ఉన్నాయి.

# రాష్ట్రంపై అల్పపీడన ద్రోణి ప్రభావం

(మొదటి పేజీ తరువాయి)

కొనసాగే వీలున్నదని అధికారులు స్పష్టంచేశారు. రాష్ట్రంలోని తూర్పు జిల్లాల్లో కొనసాగుతున్న వడగాడ్పుల తీవ్రత నేటితో ముగియనుండగా, పలు జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని చెప్పారు.ముఖ్యంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్ సహా పలు జిల్లాలకు ఉరుములతో కూడిన వర్షం కురవనున్నట్లు హెచ్చరికలు జారీచేశారు. హైదరాబాద్‌లో మే 6 నుంచి వర్షాల తీవ్రత పెరగనున్నదని వెల్లడించారు. ఆదివారం దాదాపు 12 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో ఆయా జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీచేశారు. నిజామాబాద్ జిల్లా మెండోరాలో 46 డిగ్రీలు, నల్లగొండ జిల్లా అనుముల, నిర్మల్ జిల్లా ఖానాపూర్, సిద్దిపేట జిల్లా తొగుటలో 45.9 డిగ్రీలు, ఆదిలాబాద్‌లో 45.8, పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్‌లో 45.8, ఖమ్మంలో 45.6, కరీంనగర్, మెదక్‌లో 44.6, మహబూబ్‌నగర్‌లో 44.2 డిగ్రీల చొప్పున నమోదయ్యాయి. ఆదివారం సాయంత్రం నల్లగొండ, యాదాద్రి భువనగిరి, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, ఖమ్మం, సూర్యాపేట, భూపాలపల్లి, హనుమకొండ, వరంగల్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిశాయి. సోమ, మంగళవారాల్లో కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని అధికారులు అంచనావేశారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ రద్దుకు కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

పథకాలనూ పాతరేస్తారా?అని అడిగారు. ఓవైపు గురుకులాలను దెబ్బతీసి ఉన్నత విద్యకూ ఉరివేస్తారా?అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా దుర్మార్గమైన జీవో నెంబర్ ఏడును వెంటనే వెనక్కి తీసుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రూ.10 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో ఉన్న 14 లక్షల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ పేద విద్యార్థులతో దండుకట్టి కాంగ్రెస్ సర్కారుపై సమరశంఖం పూరిస్తామని తెలిపారు. ఇప్పటికే అన్నదాతల ఆందోళనలతో అట్టుడుకుతున్న రాష్ట్రంలో దగాపడ్డ విద్యార్థులు గర్జిస్తే కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, మంత్రులు రోడ్లపై తిరగలేని పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.

# ప్రశాంతంగా నీట్


(మొదటి పేజీ తరువాయి)

ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. జూన్ మొదటి వారంలో ఫలితాలు విడుదలయ్యే అవకాశ ముందని తెలిసింది. దేశవ్యాప్తంగా 552 నగరాల్లో ఈ పరీక్షను నిర్వహించారు. దేశవ్యాప్తంగా 22,79,743 మంది విద్యార్థులు దరఖాస్తు చేశారు. వారిలో 13,32,928 మంది అమ్మాయిలు, 9,46,815 మంది అబ్బాయిలున్నారు. దరఖాస్తు చేసిన వారిలో 22.7 లక్షల మంది పరీక్షకు హాజరైనట్టు సమాచారం. దేశవ్యాప్తంగా 13 భాషల్లో నీట్ పరీక్షను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) నిర్వహించింది. తెలుగు, ఇంగ్లీష్, హిందీ, అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, మలయా ళం, మరాఠీ, ఒరియా, పంజాబీ, తమిళంతో పాటు ఉర్దూ భాషలోనూ నిర్వహించారు. నీట్ పరీక్షను తెలంగాణలో 24 పట్టణాల్లో 199 కేంద్రాల్లో జరిపారు. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, భూపాలపల్లి, గద్వాల, జగిత్యాల, జనగామ, కొత్తగూడెం, మహబూబాబాద్, మంచిర్యాల, మెదక్, మేడ్చల్, నల్లగొండ, నిజామాబాద్, సిద్ధిపేట, సూర్యాపేట, వికారాబాద్, హైదరాబా ద్, సికింద్రాబా ద్, కరీంనగర్, ఖమ్మం, రంగారెడ్డి, వరంగల్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్‌లో ఈ పరీక్షను నిర్వహించారు. రాష్ట్రం నుంచి సుమారు 73 వేల మంది విద్యార్థులు దరఖాస్తు చేస్తే 71,500 మంది పరీక్షకు హాజరైనట్టు తెలిసింది. అయితే నీట్ పరీక్షలో ఫిజిక్స్ ప్రశ్నలు కొంత కఠినంగా వచ్చినట్టు నిపుణులు, విద్యార్థులు అభిప్రాయపడ్డారు. మిగిలిన బయాలజీ, కెమిస్ట్రీ ప్రశ్నలు సాధారణంగానే వచ్చినట్టు సమాచా రం. నీట్ ప్రశ్నాపత్రంలో ఎక్కువ ప్రశ్నలు ఎన్‌సీఈఆర్టీ సిలబస్ నుంచే వచ్చాయన్న అభిప్రాయం వచ్చింది. **నీట్ విద్యార్థులకు కేటీఆర్ శుభాకాంక్షలు...** నీట్ పరీక్షకు హాజరైన్న విద్యార్థులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా ఆదివారం స్పందిస్తూ విద్యార్థుల్లో మనోధైర్యాన్ని నింపారు. నీట్ విద్యార్థులు ఏండ్ల తరబడి కష్టపడి, అంకితభావం వారిని ఈ స్థాయికి తీసుకొచ్చాయని పేర్కొన్నారు. పరీక్ష సమయంలో ఆందోళన చెందకుండా, ప్రశాంతంగా ఉండాలని సూచించారు.

మన
జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
04 -05-2026

# అన్ని వసతులు కలిగిన ఆదోని జిల్లాగా ప్రకటించాలి

● ఆదోని జిల్లా సాధన సమితికి ఏఐఎంఐఎం నాయకులు మద్దతు



**ఆదోని మన జనప్రగతి మే 03:-** ఆదోని పరిసర ప్రాంతాలతో పాటు అన్ని గ్రామాలకు అన్ని వసతులు కలిగిన ఆదోని ని జిల్లాగా ఏర్పాటు చేయాలని, ఇందులో న్యాయం ఉందని ఏఐఎంఐఎం ఆదోని పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ జునైద్ అన్నారు. శనివారం కర్నూలు జిల్లా ఆదోనిలో ఆదోని జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షకు ఏఐఎంఐఎం నాయకులు మద్దతు తెలిపి దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ జునైదు మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో ఆదోని ఎంతో పేరుగాంచిందని, రవాణా, వ్యాపార మార్గాలకు అనువైన ప్రాంతమని వీటిని దృష్టిలో పెట్టుకొని ఆదోని నీ జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎంఐఎం నాయకులు సద్దాం హుస్సేన్, నాసిర్ హుస్సేన్, షేక్షావలి, ఖాసీం, అతిక్ అహ్మద్, ఇస్మాయిల్, డాక్టర్ మహబూబ్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్




**కర్నూలు బ్యూరో మన జనప్రగతి మే 03:-** కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# నీట్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన ఇంచార్జి జిల్లా కలెక్టర్



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి మే 03:-** కర్నూలు నగరంలో నిర్వహిస్తున్న నీట్ పరీక్షా కేంద్రాలను జిల్లా ఇన్చార్జి కలెక్టర్ నూరిన్ కమర్ తనిఖీ నిర్వహించారు. ఆదివారం కర్నూలు పట్టణంలోని న్యూ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, (మైనార్టీస్), ఉర్దూ పాఠశాల, ప్రభుత్వ బాలికల పాఠశాల, ప్రభుత్వ టౌన్ మోడల్ ఉన్నత పాఠశాల, కె.వి.ఆర్ ప్రభుత్వ కళాశాల, ఇందిరా గాంధీ మెమోరియల్ స్కూల్లో నిర్వహించిన నీట్ పరీక్ష కేంద్రాలను ఇంచార్జి జిల్లా కలెక్టర్ నూరుల్ ఖమర్ గారు పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లను ప్రత్యేకంగా పరిశీలించారు. పరీక్షలు సజావుగా, పారదర్శకంగా నిర్వహించబడుతున్నాయో లేదో స్వయంగా తనిఖీ చేసి, కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలపై అధికారులకు సూచనలు ఇచ్చారు.

# మాధవరంలో చిన్నారులకు ఉచిత భగవద్గీత శిక్షణ



**సిద్దవటం మన జనప్రగతి మే 03:-** మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీలో వెలసిన శ్రీ భద్రావతి భావనారాయణ స్వామి దేవస్థానంలో గత ఏడాది కాలంగా పిల్లలకు ఉచితంగా భగవద్గీత తరగతులు నిర్వహిస్తున్నారు. ఆలయ కమిటీ సభ్యులు బోగా కుమార్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం ఉదయం 9 గంటలకు ఈ తరగతులు జరుగుతున్నాయి. గురువులు రూపా వెంకట లక్ష్మి, అవ్వారు బిందుశ్రీలు పిల్లలకు భగవద్గీత పారాయణంలో శిక్షణ ఇస్తున్నారు. ఇప్పటికే పలువురు విద్యార్థులు శ్లోకాలను అనర్గళంగా పఠిస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. మండలంలోని ఆసక్తి గల పిల్లలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఇప్పటికే ఈ కార్యక్రమానికి సిద్దవటం ఏ.యస్.ఐ సుబ్బరామచంద్ర, గ్రామంలోని పలువురు పెద్దలు ఉచిత తరగతులకు అవసరమయ్యే భగవద్గీత పుస్తకాలు పిల్లలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నారని తెలిపారు.

# మాధవరం-1 వద్ద స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని గ్రామస్తుల డిమాండ్

- సంతకాల సేకరిస్తున్న గ్రామస్థులు



**సిద్దవటం మన జనప్రగతి మే 03:-** కడప-చెన్నై జాతీయ రహదారిపై సిద్దవటం మండల పరిధిలోని మాధవరం-1 గ్రామ బస్టాండు వద్ద తరచూ జరుగుతున్న ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. సోమవారం అధికారులకు వినతిపత్రం అందజేసేందుకు ఆదివారం గ్రామస్తులు భారీగా సంతకాల సేకరణ చేపట్టారు. దాదాపు 10 వేల జనాభా కలిగిన ఈ గ్రామంలో ఇటీవల నూతనంగా రోడ్డు వేయడంతో పాత స్పీడ్ బ్రేకర్లను తొలగించారు. ఫలితంగా వాహనాలు అతివేగంగా వెళ్తుండటంతో రోడ్డు దాటే సమయంలో వృద్ధులు, మహిళలు, పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఇక్కడ జరిగిన ప్రమాదాల్లో ప్రాణనష్టం కూడా సంభవించిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బస్టాండ్ పరిసరాల్లో రద్దీ ఎక్కువగా ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. ప్రజల భద్రత దృష్ట్యా వెంటనే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ వినతిపత్రాన్ని రోడ్లు భవనాల శాఖ డీఈకి మరియు పంచాయతీ అధికారులకు అందజేయనున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

# చేనేతలకు ఆదాయం, ఆరోగ్యం ఇదే కూటమి లక్ష్యం

## రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత





**సోమందేపల్లి/శ్రీసత్యసాయి మన జనప్రగతి మే 03:-** చేనేతలకు ఏడాది పాటు అధిక ఆదాయంతో కూడిన ఉపాధి కల్పనతో ఆరోగ్య రక్షణకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. ఉచిత విద్యుత్ పథకంతో నేతన్నలకు ఆర్థిక వెసులుబాటు కలిగిందన్నారు. రాష్ట్రంలో చేనేత ఉత్పత్తులను పెంచడంతో పాటు నేతన్నలకు ఏడాది పాటు ఉపాధి కల్పనే లక్ష్యంగా టెక్స్టైల్స్ పార్కులు, మెగా, మినీ క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆసక్తి కలిగిన చేనేతలకు ఎంఎస్ఎంఈ పార్కుల్లో అవకాశమిస్తున్నామన్నారు. శ్రీసత్యసాయి జిల్లా సోమందేపల్లి మండలం కొత్తపల్లిలో పలువురు చేనేత కుటుంబాలను వారి ఇంటికి వెళ్లి మంత్రి సవిత ఆదివారం పలుకరించారు. చేనేతలకు మంత్రి సవిత స్వయంగా కరెంట్ బిల్లు అందజేశారు. ఉచిత విద్యుత్ పథకం అమలు వల్ల కలిగిన లాభాలను అడిగి తెలుసుకున్నారు. ఇందుకు ఆయా చేనేత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తంచేశారు. ఉచిత విద్యుత్ పథకం ద్వారా తమకు ఆర్థిక మేలు జరిగిందన్నారు. జీరో పేమెంట్ విద్యుత్ బిల్లులను మంత్రికి చూపించారు. ఇచ్చినమాటకు కట్టుబడుతూ, ఉచిత విద్యుత్ హామీ నెరవేర్చిన సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేశ్ కు, కూటమి ప్రభుత్వానికి చేనేతలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, నేతన్నలకు సీఎం చంద్రబాబునాయుడు ఉచిత విద్యుత్ పథకం అమలు చేస్తున్నారన్నారు. ఈ పథకం ద్వారా మగ్గం నేతన్నలకు నెలకు రూ.720లు, సంవత్సరానికి రూ.8,640లు, మరమగ్గం మీద నేసే కుటుంబానికి నెలకు రూ.1,800లు, ఏడాదికి రూ.21,600లు లబ్ధి కలుగుతోందన్నారు. రాష్ట్రంలో 55,405 మగ్గం నేతన్నల కుటుంబాలకు, 8,611 మరమగ్గం మీద నేసే కుటుంబాలను ఉచిత విద్యుత్ పథకం కింద అర్హులుగా గుర్తించామన్నారు. మిగిలిన అర్హులకూ ఉచిత విద్యుత్ పథకం వర్తించేలా కృషి చేస్తున్నామన్నారు. **చేనేత రంగ అభివృద్ధికి పెద్దపీట** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చేనేత రంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తోందని మంత్రి సవిత తెలిపారు ఒకవైపు చేనేత పరిశ్రమకు పూర్వవైభవం తీసుకొచ్చేలా చర్యలు చేపడుతూనే, నేతన్నలకు వ్యక్తిగత లబ్ధి కలిగేలా పథకాలు అమలు చేస్తోందన్నారు. దీనిలో భాగంగా, గత నెల ఒకటో తేదీ నుంచి చేనేతలకు మేలు కలిగేలా కూటమి ప్రభుత్వం ఉచిత విద్యుత్ పథకానికి శ్రీకారం చుట్టింది. 50 ఏళ్లు నిండిన నేతన్నలకు రూ.4 వేల చొప్పున పెన్షన్ అందజేస్తోందన్నారు. ఏటా రూ.5 కోట్ల మేర త్రిఫ్ట్ ఫండ్ నిధులు కేటాయిస్తోందన్నారు. ముద్ర రుణాలు అందజేస్తున్నామన్నారు. 15 శాతం సబ్సిడీ నూలును, 90 శాతం సబ్సిడీతో మగ్గం పనిముట్లు అందజేస్తున్నామని తెలిపారు. ఆప్కో ద్వారా చేనేత ఉత్పత్తుల అమ్మకాలు పెంచేలా ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆన్ లైన్ ద్వారా నేరుగా వినియోగదారుల ఇళ్లకే చేనేత ఉత్పత్తులను డోర్ డెలివరీ చేస్తున్నామన్నారు. నేతన్నలకు ఏడాదంతా ఉపాధి కల్పించడంతో పాటు అధిక ఆదాయంతో కూడిన ఆరోగ్య రక్షణకు ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ఇందుకోసం యూనివర్శల్ హెల్త్ పాలసీని తీసుకొస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. అనంతరం మంత్రి సవితను చేనేత కుటుంబాలు ఘనంగా సత్కరించాయి. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సమగ్రమైన జాతీయ యువజన విధానాన్ని ప్రవేశపెట్టాలి



**దేవనకొండ మన జనప్రగతి మే 03:-** దేవనకొండ మండలంలోసమగ్రమైన జాతీయ యువజన విధానాన్ని ప్రవేశపెట్టాలని సిపిఐ మండల కార్యదర్శి ఎమ్. నరసరావు డిమాండ్ చేశారు. ఆదివారం దేవనకొండలో అఖిల భారత యువజన సమాఖ్య 67 వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు ఎం మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎమ్.రామాంజనేయులు పతాకావిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర ఉద్యమం అందించిన స్ఫూర్తిని ముందు తీసుకెళ్తూ, సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం యువతను ఐక్యం చేయాలనే లక్ష్యంతో ఏఐవైఎఫ్ పనిచేస్తుందన్నారు. ఏఐవైఎఫ్ స్థాపించిన రోజు నుండి ఈ రోజు వరకు దేశవ్యాప్తంగా యువజన సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం, దేశంలో 18 సంవత్సరాలు నిండిన యువతకు ఓటు హక్కు ఇవ్వాలని, విద్యా ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, ప్రజా ఆరోగ్య రంగంలో మెడికల్ మాఫియాకు వ్యతిరేకంగా ఏఐవైఎఫ్ ఉద్యమిస్తుందని వారన్నారు. మోడీ ప్రభుత్వం ఎన్నికలలో సంవత్సరానికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కోటి ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా నిరుద్యోగ యువతను మోసం చేశారని వారు అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలలో నిరుద్యోగులకు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని లేకపోతే నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకు ఉద్యోగాలు, భృతి ఇవ్వకుండా మోసం చేశారని వారన్నారు. భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ (దీబీజు+ూా) ద్వారా దేశవ్యాప్తంగా నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైద్యశాలలో వైద్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఖాళీగా ఉన్న వైద్య పోస్టులను భర్తీ చేయాలని, నాణ్యమైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువత సమస్యల పరిష్కారం కోసం ఏఐవైఎఫ్ దశల వారి పోరాటం చేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి కె. భాస్కర్, ఏఐవైఎఫ్ నాయకులు మధు, రఫీ, హరికృష్ణ, రంగస్వామి, రంగడు, కోదండ, మద్దిలేటి, వీరస్వామి,వీరేష్,శేఖర్, రఫీ,దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# పేద పిల్లల చదువుపై రాజకీయం చేస్తారా?



● వైఎస్సార్సీపీకి మంత్రి నారాయణ స్ట్రాంగ్ కౌంటర్ ● విషయం తెలుసుకుని మాట్లాడండి

● విమర్శకులపై మంత్రి నారాయణ సెటైర్ ● ప్రభుత్వ సొమ్ము కాదు ● అంతా దాతల సహకారమే ● నెల్లూరు స్కూళ్ల అభివృద్ధిపై నారాయణ క్లారిటీ. ● RTI ద్వారా వాస్తవాలు తెలుసుకోండి. ● వైసీపీ నేతలకు మంత్రి నారాయణ ఓపెన్ ఛాలెంజ్. ● గ్రీన్ సిటీ యజ్ఞం నా సొంత బాధ్యత.. ● కార్పొరేషన్ నిధులు వాడలేదు: మంత్రి నారాయణ ● 11 సీట్లు వచ్చినా బుద్ధి రాలేదు..

## వైసీపీ నేతలపై అబ్దుల్ అజీజ్, రూప్ కుమార్ ధ్వజం.

**నెల్లూరు మన జనప్రగతి మే 03:-**నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి లనురాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆదివారం పరిశీలించారు.గచ్చు కాలువ, రామిరెడ్డి కాలువ ఆధునీకరణ పనులతో పాటు, డీఎస్సార్ స్కూల్ ,వక్ఫ్ బోర్డు స్థలంలో 20 కోట్లతో స్విమ్మింగ్ పూల్ సౌకర్యంతో నిర్మిస్తున్న హైస్కూల్ పనులను ఆయన పర్యవేక్షించారు. పొర్లుకట్టపై 1.2 కోట్లతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు .విమర్శకులపై నిప్పులు చెరిగారు. పేద పిల్లల భవిష్యత్తు కోసం స్కూళ్లను ఆధునీకరిస్తుంటే ఓర్వలేక కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని ,విషయం తెలుసుకొని విమర్శలు చేస్తే బాగుంటుందని సూచించారు. 10 కోట్ల సీఎస్ఆర్ నిధులతో డీఎస్ఆర్ కన్స్ట్రక్షన్ కంపెనీ మూలాపేట బాలికోన్నత పాఠశాలను అభివృద్ధి చేస్తోందన్నారు .నగరంలో చేపట్టిన గ్రీన్ సిటీ యజ్ఞానికి తన స్నేహితులు, పూర్వ విద్యార్థుల సహకారమే తప్ప కార్పొరేషన్ నిధులు వాడలేదని తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, రూప్ కుమార్ యాదవ్ లు మాట్లాడుతూ మంత్రి నారాయణ పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతుంటే అడ్డుతగలడం సిగ్గుచేటని మండిపడ్డారు .11 సీట్లకు పరిమితమైనా వైఎస్సార్సీపీ నేతలకు బుద్ధి రాలేదని, అన్న క్యాంటీన్లు, స్కూళ్ల అభివృద్ధిపై విషం చిమ్మడం వారి దిగజారుడుతనానికి నిదర్శనమని ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్ ,మేయర్ సుజాతా అశోక్ ,డిప్యూటీ మేయర్ తహసీన్ ఇంతియాజ్ ,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ ,మాజీ జెడ్పిటీసీ విజేతా రెడ్డి ,డిఎస్సార్ కనస్ట్రక్షన్స్ ప్రతినిధి,కార్పొరేటర్ ఖలీల్ ,టీడీపీ నేతలు అన్నంగి ప్రసాద్ ,ప్రెసిడెంట్ నాని ,మొయినుద్దీన్ ,కాలేషా తదితరులు పాల్గొన్నారు .

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
04 -05-2026

## సిద్ధవటంలో వైభవంగా గంగమ్మ జాతర... పోటెత్తిన భక్తులు



**సిద్ధవటం మన జనప్రగతి మే 03:-** మండల కేంద్రమైన సిద్ధవటంలో గ్రామదేవత గంగమ్మ అమ్మవారి వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి. పసుపు కుంకుమలతో అలంకరించిన అమ్మవారికి మహిళలు పెద్ద ఎత్తున బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. డప్పు వాయిద్యాలు, పూనకాలతో గ్రామంలో కోలాహలం నెలకొంది.గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. సకాలంలో వర్షాలు కురిసి, పంటలు బాగా పండి రైతులు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ఎడ్ల బండ్లు, పోతురాజు విగ్రహంతో నిర్వహించిన ఊరేగింపు భక్తులను ఆకట్టుకుంది. గ్రామస్తులు, మహిళలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

## పులివెందల ఆర్టీసీ డిపోలో ఆన్ కాల్ డ్రైవర్ల నియామకం

### - డిపో మేనేజర్ ప్రేమ్ కుమార్



**పులివెందల అర్బన్ మన జనప్రగతి మే 03:-** ఆర్టీసీ పులివెందల డిపోలో తాత్కాలిక ప్రాతిపదికన పనిచేసేందుకు 'ఆన్ కాల్ డ్రైవర్ల' భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డిపో మేనేజర్ ప్రేమ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.సంస్థ అవసరాల దృష్ట్యా ఈ నియామకాలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. దరఖాస్తుదారులకు కనీసం 21 ఏళ్ల వయస్సు నిండి ఉండిహెవీ డ్రైవింగ్ లైసెన్స్ పొంది కనీసం 18 నెలల అనుభవం తప్పనిసరి ఉండాలన్నారు.ఆసక్తి గల అభ్యర్థులు మే 7, 2026 (గురువారం) లోపు తమ దరఖాస్తులను సమర్పించాల్సి ఉంటుందని పులివెందల ఆర్టీసీ డిపో మేనేజర్ కార్యాలయం నందుమరిన్ని వివరాలకు సంప్రదించాలన్నారు.ఈ నియామక ప్రక్రియకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే 7382867972 నెంబర్‌ను సంప్రదించాలని డీఎం సూచించారు.

## శివాలయం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి మే 03:-** ప్రొద్దుటూరు నియోజకవర్గం రాజుపాలెం మండలం కొర్రపాడు గ్రామం నందు శివాలయం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, యువనాయకులు నంద్యాల కొండారెడ్డి. శివాలయం విగ్రహ ప్రతిష్టకు వచ్చిన భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించిన యువనాయకులు నంద్యాల కొండారెడ్డి. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, లేపాక్షి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులోకి మ్యాంగో డిజిటల్ ప్రింటింగ్

**కడప మన జనప్రగతి మే 03:-** కడప నగరం కోపరేటివ్ కాలనీలోని అందుబాటులోకి మ్యాంగో డిజిటల్ ప్రింటింగ్ వచ్చిందని యజమాని సుబ్బరాయుడు తెలిపాడు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు మన్సూర్ ఆలీ ఖాన్ జనసేన పార్టీ నాయకుడు జీ వి రమణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యధికమైన ప్రింటింగ్ మిషన్ ఉండడం సంతోషమని 24 అవర్స్ నగర వాసులు అందుబాటులో ఉంటాయని ఫ్లెక్సీ ప్రింటింగ్ ఫోటో ఫ్రేమ్స్ రోల్ అఫ్ స్టాండ్ విస్టింగ్ కార్డ్స్ హోల్డింగ్స్ లైటింగ్ బోర్డ్స్ పాంప్లెట్స్ అనేక రకాల ప్రింటింగులు ఉంటాయని ప్రజలు వినియోగించుకొని ఆదరించాలని కోరుకోరారు ఈ కార్యక్రమంలో వినయ్ లక్ష్మీ నరసింహ స్నేహితులు తదితరులు పాల్గొన్నారు



## వెనుకబడిన తరగతుల అభ్యున్నతే లక్ష్యం

**● రాష్ట్ర సమాచార మరియు పౌర సంబంధాలు మరియు గృహ నిర్మాణం శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ● కడపలో శాశ్వత బీసీ స్టడీ సర్కిల్.. కలెక్టర్‌తో మంత్రి ఫోన్‌లో చర్చలు ● గోకుల్ సేవా సమితికి 3.5 ఎకరాల్లో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు ● వెనుకబడిన వర్గాల అభివృద్ధికి మంత్రి భరోసా**



**కడప మన జనప్రగతి మే 03:-** వెనుకబడిన తరగతుల అభ్యున్నతే లక్ష్యమని, వారి విద్యా, సామాజిక అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని రాష్ట్ర సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు.ఆదివారం రాయచోటి పర్యటనలో భాగంగా స్థానిక కడప ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కు రాష్ట్ర సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి విచ్చేశారు. స్థానికులు, కార్యకర్తలు, నాయకులు పుష్పగుచ్చాలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. జిల్లాలోని వెనుకబడిన తరగతులు, యాదవ సంఘాల అభివృద్ధికి సంబంధించి పలు కీలక అంశాలను మంత్రి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి గారితో ఫోన్ ద్వారా ప్రస్తావించారు.బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటుకు కృషి:లిజిల్లాలో శాశ్వత ప్రాతిపదికన బీసీ స్టడీ సర్కిల్ భవనాన్ని నిర్మించాలని, అందుకు తగిన ప్రపోజల్స్ సిద్ధం చేయాలని మంత్రి కలెక్టర్‌ను కోరారు.లిగోకుల సేవా సమితి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి గాను 3.5 ఎకరాల స్థలాన్ని తక్కువ ధరకే కేటాయించే విషయంపై కలెక్టర్‌తో చర్చలు జరిపారు.ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు పలువురు బీసీ సంఘాల నేతలు, యాదవ సంఘం ప్రతినిధులు, ఇతర సంఘాల నేతలు మంత్రిని కలిసి వారి సమస్యలను విన్నవించగా అందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు

## ఎస్ ఎస్ మాల్ పై ప్రవీణ్ కుమార్ రెడ్డి సంచలన ఆరోపణలు



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి మే 03:-**ప్రొద్దుటూరులోని ఎస్ ఎస్ మాల్ నిర్మాణంపై తెదేపా నాయకుడు జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి పలు ఆరోపణలు చేశారు. ఈ మాల్ ఏర్పాటులో అనేక అనుమానాస్పద అంశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి పాలన కాలంలో తీసుకున్న నిర్ణయాల వల్ల పట్టణ అభివృద్ధికి ఆటంకం ఏర్పడిందని తెలిపారు. ముఖ్యంగా, పట్టణ అభివృద్ధి మందగించడం, ప్రజల భద్రతపై సందేహాలు తలెత్తడం, మున్సిపాలిటీకి రావాల్సిన నిధులు ఆలస్యమవడం వంటి సమస్యలు ఏర్పడ్డాయని వివరించారు. సమాచార హక్కు చట్టం ప్రకారం పొందిన వివరాల ప్రకారం, ఎస్ ఎస్ మాల్‌కు ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ మంజూరు కాలేదని మున్సిపల్ అధికారులు వెల్లడించినట్లు చెప్పారు. అలాగే, బీపీఎస్ పథకం కింద చెల్లించాల్సిన రూ.5.5 కోట్ల ఫైల్ పెండింగ్‌లో ఉండిపోయిందని ఆయన పేర్కొన్నారు.మున్సిపాలిటీకి ఇప్పటికీ సుమారు రూ.9 కోట్ల బకాయిలు రావాల్సి ఉందని, అవి సమయానికి వసూలైతే పట్టణ అభివృద్ధికి తోడ్పడుతుందని అభిప్రాయపడ్డారు.మహర్షి స్కూల్, డీఏడబ్ల్యూ కాలేజీ వంటి అంశాలపై కూడా స్పష్టత ఇవ్వాలని ఆయన కోరారు. ఇది మొదటి విడత మాత్రమేనని, త్వరలో మరిన్ని వివరాలతో ముందుకు వస్తానని ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు.

## ఇసుక అక్రమ రవాణాపై టీడీపీ నేతల ఆగ్రహం

### గనుల శాఖ అధికారుల ఖాతాలు స్తంభింపజేయాలని డిమాండ్



**ఒంటిమిట్ట మన జనప్రగతి 03:-** రాజంపేట నియోజకవర్గంలోని మందరం, నందలూరు మండలం టంగుటూరు, ఆడిపూరు, ఒంటిమిట్ట మండలం దర్జీపల్లి క్వారీల్లో భారీ స్థాయిలో ఇసుక అక్రమ రవాణా జరుగుతోందని టీడీపీ సీనియర్ నేత కొమరా వెంకట నరసయ్య ఆరోపించారు. చెయ్యేరు, పెన్నా నదుల్లో హిటాచీలు, జేసీబీలతో నిబంధనలకు విరుద్ధంగా రోజుకు 25 టిప్పర్లతో ఇసుకను బెంగళూరు, మద్రాసు, కందుకూరుకు తరలిస్తున్నారని తెలిపారు. వైఎస్ఆర్ పార్టీ నేతలతో కలిసి మిథున్ రెడ్డి అనుచరుడు ఎన్నికల ముందు కూటమిలో చేరి ఈ అక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు. అరికట్టాల్సిన గనుల శాఖ అధికారులు మామూళ్ల మత్తులో నదులను పట్టించుకోవడం లేదని, వారి బ్యాంకు ఖాతాలను ఏసీబీ వెంటనే స్తంభింపజేయాలని డిమాండ్ చేశారు. గనుల శాఖ అండతోనే ఈ అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన వేల కోట్ల ఇసుక దోపిడి కంటే కూటమి ప్రభుత్వంలోనూ అక్రమాలు ఎక్కువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే సమావేశంలో పార్లమెంట్ పార్టీ మాజీ నేత ఉన్నం కిరణ్ స్వామి మాట్లాడుతూ, ఇసుక అక్రమాల్లో ఇంచార్జి జగన్మోహన్ రాజు, ఆయన బంధువు బీజేపీ నేత మహేష్ రాజు పేర్లు వినిపించినా స్పందించకపోవడం దురదృష్టకరమని అన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో టిడిపి రాజంపేట పార్లమెంటు మాజీ ఉపాధ్యక్షుడు పుత్తా రామచంద్రయ్య, మామిళ్ల ఈశ్వరయ్య, పామూరు సుబ్రమణ్యం, డాక్టర్ శివకుమార్ తదితర టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల సాకారం దిశగా చర్యలు వేగవంతం



**రాయచోటి మన జనప్రగతి మే 03:-** రూరల్ మండలంలోని దిగువ అబ్బవరం ఎన్టీఆర్ హౌసింగ్ లేఔట్‌లో గృహ నిర్మాణ ప్రగతిపై రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారథి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించారు. లేఔట్‌లో 2.20 ఎకరాల్లో 120 ప్లాట్లు ఉండగా, మొదటి దశలో 93 ఇళ్లకు అనుమతి ఇచ్చారు. ఇప్పటివరకు 51 ఇళ్లు పూర్తయ్యాయి, మిగిలినవి వివిధ దశల్లో కొనసాగుతున్నాయి.లేఔట్ అభివృద్ధికి రూ.167.40 లక్షలు మంజూరు కాగా, రూ.117.39 లక్షలు ఖర్చు చేశారు. రోడ్లు, నీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలపై కూడా చర్యలు కొనసాగుతున్నాయి.మంత్రి పార్థసారథి మాట్లాడుతూ పేదలకు గృహ వసతి కల్పన ప్రభుత్వ లక్ష్యమని, లబ్ధిదారులు త్వరగా ఇళ్లు పూర్తి చేసుకోవాలని సూచించారు. 2026 సెప్టెంబర్‌తో PMAY గడువు ముగుస్తుందని, అప్పటిలోపు నిర్మాణం పూర్తి చేయాలని హెచ్చరించారు.మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ కాలనీని ఆదర్శ కాలనిగా తీర్చిదిద్దుతామని, రూ.2 కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పించామని తెలిపారు. వెలిగల్లు ప్రాజెక్టు ద్వారా తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం అందించనున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, ఆర్డీఓ శ్రీనివాస్, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ అధికారులు, జిల్లా స్థాయి అధికారులు, లబ్ధిదారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామాన్యుడిలా హోటల్‌కు... ప్రజలతో కలిసి అల్పాహారం చేసిన మంత్రి కొలుసు పార్థసారథి

**● నిరాడంబరత చాటుకున్న మంత్రి: వీరయ్య హోటల్‌లో ప్రజలతో మమేకం**



**కడప టౌన్ మన జనప్రగతి మే 03:-** రాష్ట్ర సమాచార పౌర సంబంధాల మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి గారు తన నిరాడంబరతను చాటుకున్నారు. ఎటువంటి ఆడంబరాలు లేకుండా నిరాడంబరంగా సామాన్య ప్రజలతో మమేకమై వారిని ఆశ్చర్యపరిచారు.రాయచోటి పర్యటనలో భాగంగా ఆదివారం ఉదయం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి బయలుదేరి కడప రైల్వే స్టేషన్ మార్గంలోని వీరయ్య హోటల్‌ను మంత్రి సందర్శించారు. అక్కడ సామాన్య ప్రజలు, స్థానిక నాయకులతో కలిసి కూర్చుని అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా హోటల్‌కు వచ్చిన వారితో సరదాగా సంభాషిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.అధికారిక హోదా పక్కన పెట్టి, సామాన్యుడిలా ప్రజల మధ్యకు వచ్చి వారితో కలిసి సమయాన్ని గడపడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు నిరంతరం చేరువగా ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఈ సందర్భంగా మంత్రి పునరుద్ఘాటించారు.

## జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: ఇంచార్జి డిఆర్ఓ వెంకటపతి



**కడప మన జనప్రగతి మే 03:-** ఈ నెల 04 వ తేదీన జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు ప్రజలు వినియోగించుకోవాలని ఇంచార్జి డి ఆర్ ఓ వెంకట పతి ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు.అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా,లేదా తమ ఫిర్యాదులకుసంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 04 వతేదీన సోమవారం కలెక్టరేట్ లోని సభా భవన్ నందు ప్రజాసమస్యలపరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్ లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లాఅధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో తమ వివరాలతో పాటు వారి సమస్యలకుసంబంధించి అర్జీలను అంద జేయాలన్నారు.అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పునుతీసుకురావాలని సూచించారు.సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని,అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు,ఎండార్స్మెంట్ ను వాట్సాప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలుపిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్య క్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు.అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారుడయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమండయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి ఉ.10 గంటల వరకు జరుగుతుందన్నారు.ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారుప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జి డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## సమస్యలపై గ్రామస్థాయిలో యువకులు పోరాటానికి సిద్ధం కావాలి: ఏఐవైఎఫ్



**పత్తికొండ మన జనపతి మే 03:-** గ్రామీణ ప్రాంతాలలో యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలకు యువత సిద్ధం కావాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీరాములు గౌడ్ యువతకు పిలుపునిచ్చారు.సమావేశం ప్రారంభానికి ముందుగా ఏఐవైఎఫ్ 67వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏఐవైఎఫ్ జెండాను మాజీ ఏఐవైఎఫ్ నాయకులు పి. రామచంద్రయ్య ఏఐవైఎఫ్ పతకాన్ని ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం జరిగిన మండల జనరల్ బాడీ సమావేశం పత్తికొండ సిపిఐ కార్యాలయంలో మండల అధ్యక్షులు ఉపేంద్రాచారి అధ్యక్షత జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా మాజీ ఏఐవైఎఫ్ నాయకులు పి. రామచంద్రయ్య,కారుమంచి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీరాములు గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమలు, ఉపాధి లేక యువత ఇతర ప్రాంతాలకు వలస వెళుతున్నారని, చదువు పూర్తి చేసుకున్న యువత ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా మారుతున్నారని, అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత హామీని గాలికి వదిలేస్తున్నారని, ఉపాధి చూపించని వారికి, నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి రెండు సంవత్సరాలనుండి ఇవ్వకుండా నిరుద్యోగుల గొంతు నొక్కుతూన్నారని వారు వాపోయారు. జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతమైనటువంటి ఆలూరు నియోజకవర్గంలో పంటల పరిరక్షణ కోసం జింకల పార్క్ ఏర్పాటు చేస్తామని చెప్పి,వాటిని విస్మరించి యువతను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కావున ప్రభుత్వాలపై పోరాటానికి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమేష్,జిల్లా సమితి సభ్యులు పెద్దయ్య,మోహన్,మండల కార్యదర్శి అల్తాఫ్ బాషా,సిపిఐ మండల సహాయ కార్యదర్శి కాశీమ్ తదితరులు పాల్గొన్నారు.**నూతన కమిటీ ఎన్నిక** మండల అధ్యక్షులు-పరమేష్, ప్రధాన కార్యదర్శి-సిద్దు, ఆర్గనైజింగ్ కార్యదర్శి-రవికుమార్,ఆఫీస్ బేరర్స్ గా అల్తాఫ్, శివ, మాబాషా, ఇమ్రాన్, మోహన్, వీరేష్,ఇర్ఫాన్ లతో పాటు 17మంది కార్యవర్గం, 31 సమితి సభ్యులతో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది.

# ఏపీజీవైఎస్ఎస్ ఆధ్వర్యంలో ఎస్.టి కాలనీకి బోర్డు ఏర్పాటు



**పీలేరు, మన జనప్రగతి మే 03:-** పీలేరు మండలంలోని అగ్రహారం పంచాయతీ పరిధిలోని ఆరేంవారిపల్లి ఎస్.టి కాలనీ సమీపంలో ఆదివారం ఉదయం సూచిక బోర్డు ఏర్పాటు కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ఏ.పీ.జి.వై.ఎస్.ఎస్ జిల్లా అధ్యక్షుడు కిల్లా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏ.పీ.జి.వై.ఎస్.ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీనివాసులు, సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు జానం గంగిరెడ్డి, ఆంధ్రప్రదేశ్ ఆదివాసి ఎరుకల సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ వర్మ హాజరై బోర్డును ప్రారంభించారు. కార్యక్రమం సందర్భంగా వారు మాట్లాడుతూ, గతంలో ఆరేంవారిపల్లి సమీపంలోని ఎస్.టి కాలనీకి గుర్తింపు లేకపోవడం వల్ల ప్రజలు కాలనీకి చేరుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని తెలిపారు.ప్రత్యేకంగా సూచిక బోర్డు లేకపోవడం వల్ల కాలనీ స్థానాన్ని గుర్తించడం కష్టంగా ఉండేదని పేర్కొన్నారు. ఈ సమస్యను కాలనీవాసులు ఏ.పీ.జి.వై.ఎస్.ఎస్ నాయకుల దృష్టికి తీసుకువెళ్లగా, వారు వెంటనే స్పందించి కాలనీవాసుల అభిప్రాయాన్ని గౌరవిస్తూ సంఘం సొంత ఖర్చులతో "ఆరేంవారిపల్లి ఎస్.టి కాలనీ" పేరుతో సూచిక బోర్డు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ చర్యతో కాలనీవాసులకు సౌలభ్యం కలగడంతో పాటు, కాలనీకి ఒక ప్రత్యేక గుర్తింపు లభించిందని నాయకులు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా గిరిజన ప్రాంతాల అభివృద్ధికి సంఘం కట్టుబడి పనిచేస్తుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, గిరిజన మహిళలు, పెద్దబ్బ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అంగన్వాడి వర్కర్,హెల్పర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం: సిడిపిఓ,ఏ.నాగమణి




**బొమ్మనహల్ మన జనప్రగతి మే 03:-**మహిళా శిశు సంక్షేమ శాఖ ఐసిడిఎస్ కనేకల్ ప్రాజెక్ట్ పరిధిలో బొమ్మనహల్ మండల పరిధిలోని ఖాళీగా ఉన్న అంగన్వాడి వర్కర్ మరియు సహాయకుల పోస్టులకు నోటిఫికేషన్ విడుదలైంది.అర్హత గల మహిళా అభ్యర్థుల నుండి ఈనెల 4 నుంచి 11 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు.అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తులను కనేకల్ సిడిపిఓ కార్యాలయంలో సమర్పించాలని, సిడిపిఓ,ఏ.నాగమణి తెలిపారు. ఈ సందర్భంగా సిడిపిఓ, ఏ.నాగమణి మాట్లాడుతూ.. మండల మొత్తం మీద 1 అంగన్వాడి వర్కర్,5 సహాయకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇందులో హరే సముద్రంలో వర్కర్ (రాజ-జుబౌ) పోస్టు,అంబాపురం మరియు సిద్ధరాంపురంలో హెల్పర్ (రాజ),శాతవాహన ఫ్యాక్టరీ,దేవగిరి, బొల్లనగుడ్డం లో హెల్పర్ (రాజ) పోస్టులు ఉన్నాయన్నారు.అప్లై చేసుకోవలసిన అభ్యర్థులు 10వ తరగతి ఉత్తీర్ణులు,వివాహితులు, సంబంధిత గ్రామానికి చెందిన స్థానికురాలు అయి ఉండాలి. అదేవిధంగా వయస్సు 01-07-2025 నాటికి 21 నుండి 35 సంవత్సరాల మధ్య ఉండాలి. రాజ/రూ ప్రాంతాల్లో కనీస వయస్సు 18 సంవత్సరాలు అనుమతించబడుతుంది.దరఖాస్తుతో పాటు 10వ తరగతి మార్కుల మెమో,నివాస,కుల ధృవీకరణ పత్రాలు,వికలాంగులైతే ధృవీకరణ పత్రం,పాస్‌పోర్ట్ ఫోటో సమర్పించాలి,అదేవిధంగా అన్ని పత్రాలు గెజిటెడ్ ఆఫీసర్ ద్వారా ధృవీకరించాలన్నారు,మరిన్ని వివరాలకు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కనేకల్ సిడిపిఓ కార్యాలయం, సంప్రదించవచ్చని సిడిపిఓ తెలియజేశారు.

# నెల్లూరులో నారాయణ మార్క్ అభివృద్ధి

**● సంతపేటలో జననీరాజనం ● అభివృద్ధి ప్రదాతకు బ్రహ్మరథం ● మంత్రిపై కురిసిన పూల వాన ● స్పాట్‌లోనే నిర్ణయం ● రజకుల సమస్య తీర్చిన మంత్రి నారాయణ ● బుజ్జమ్మరేవు దోభీఘాట్ మోడ్రనైజేషన్‌కు గ్రీన్ సిగ్నల్. ● పినాకినీ పార్క్, బోడిగాడి తోట పార్కులపై మంత్రి స్పెషల్ ఫోకస్.**

**నెల్లూరు మన జనప్రగతి మే 03:-** నెల్లూరు సిటీ అభివృద్ధిలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ దూకుడు పెంచారు..ఆదివారం సాయంత్రం సంతపేటలో పర్యటించిన మంత్రికి మహిళలు పూల వర్షంతో నీరాజనాలు పలికారు .అభివృద్ధి ప్రదాతకు స్థానికులు బ్రహ్మరథం పట్టారు. ఆంజనేయస్వామి ఆలయంలో పూజల అనంతరం బుజ్జమ్మరేవు దోభీఘాట్‌ను సందర్శించిన మంత్రి, రజకుల సమస్యలను విని స్పందించారు .ఆధునీకరణ పనులకు ఎస్టిమేషన్లు వేయాలని ఆదేశించడంతో రజకులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. రంగనాయకులపేటలోని పినాకినీ పార్క్, బోడిగాడి తోటలో శరవేగంగా సిద్ధమవుతున్న నూతన పార్కులను కూడా పరిశీలించారు.నెల్లూరు సుందరీకరణ పనుల్లో వేగం పెంచాలని అధికారులకు దిశానిర్దేశం చేశారుఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్ ,మేయర్ సుజాతా అశోక్ ,రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ ,రాష్ట్ర వేర్ హౌస్ కార్పొరేషన్ డైరెక్టర్ కపిర శ్రీనివాసులు ,ప్రెసిడెంట్ సిద్దయ్య ,వైస్ ప్రెసిడెంట్ గుణుకుల నరసింహారావు ,మహిళా క్లస్టర్ కపిర రేవతి ,5వ డివిజన్ క్లస్టర్ శశి ,ప్రెసిడెంట్ కూలి గంగాధర్ టీడీపీ సిటీ మహిళా విభాగం అధ్యక్షురాలు రాజేశ్వరి స్థానిక టీడీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# 29 మంది కంటి రోగులకు ఆపరేషన్లు



**రాయచోటి మన జనప్రగతి మే 03:-** రాయచోటి మండల పరిధిలోని చెన్నముక్కపల్లి గ్రామంలో గల లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం జరిగిన కంటి వైద్య శిబిరంలో 29 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు.ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంతో పాటు రాజంపేట,రైల్వే కోడూరు, సుండుపల్లె, వీరబల్లి, యర్రావారిపాలెం ,కేవీపల్లి,కలకడ,కలికిరి,పీలేరు, గుర్రంకొండ ,పెద్దమండెం, ఎన్.పి. కుంట, చక్రాయపేట,కడప తదితర ప్రాంతాల నుండి వచ్చిన 50 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించిన కంటి వైద్యులు అందులో అర్హులైన 29 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు.అలాగే గతంలో ఆపరేషన్ చేయించుకున్న 35 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు,మందులు పంపిణీ చేశారు.అనంతరం కంటి ఆపరేషన్ల కోసం వచ్చిన కంటి రోగులతో పాటు వారి వెంట ఉన్న సహాయకులకు గుర్రంకొండ మండలం నడిమికండ్రిగ పంచాయతీలోని మొటుకు గ్రామానికి చెందిన దాత,ఎన్నారై ఎర్రగొండ గోవర్ధన్ రెడ్డి సహకారంతో అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ వైవిఆర్ స్వరూప్ గుప్తా,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెన్నూరు అన్వర్ భాష,ఏపీఐఐసీ మాజీ డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి,చెన్నముక్కపల్లె సిద్ధారెడ్డి,న్యాయవాది గాలివీటి పవనిశ్ రెడ్డి,కంటి వైద్యులు సురేష్ బాబు,భార్గవి,ఆత్మాలిక్ అసిస్టెంట్ మూలి రాజగోపాల్ రెడ్డి,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుపై 'గీతం' విద్యాసంస్థల దౌర్జన్యం

**● విద్యాసంస్థలా? ఫ్యాక్షన్ అడ్డాలా?**



**అనంతపురం /ఉరవకొండ మన జనప్రగతి మే 03:-** విద్యాబుద్ధులు నేర్పాల్సిన సంస్థలే గూండాగిరీకి దిగితే, సమాజానికి రక్షణ ఎక్కడ ఉంటుంది? అనంతపురం లో గీతం కాలేజీ యాజమాన్యం ఒక జర్నలిస్టు పట్ల ప్రవర్తించిన తీరు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపుతోంది. అక్షరాన్ని అణచివేయడానికి వారు ఎంచుకున్న మార్గం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా ఉంది. అరాచకానికి పరాకాష్ట గీతం కాలేజీలోని లోపాలను ఎత్తిచూపుతూ మనం పత్రికలో కథనం ప్రచురితమైందన్న నెపంతో, కాలేజీ ప్రతినిధులు బరితెగించారు. సదరు విలేకరి లక్ష్మీ నారాయణ ఇంటిపైకి వెళ్లి బెదిరింపులకు దిగడమే కాకుండా, సభ్య సమాజం తలదించుకునేలా ప్రవర్తించారు. ఒక మహిళా ప్రతినిధి సమక్షంలోనే ఆ జర్నలిస్టును బలవంతంగా కాళ్లు పట్టించుకోవడం, ముక్కు నేలకు రాయించడం వంటి అమానవీయ చర్యలకు పాల్పడ్డారు. ఇది కేవలం ఒక వ్యక్తిపై జరిగిన దాడి కాదు, యావత్ జర్నలిస్ట్ లోకంపై జరిగిన దాడి అని సామాజిక కార్యకర్తలు మండిపడుతున్నారు.ఒక వార్త అవాస్తవమని భావిస్తే ఏ వ్యక్తయినా లేదా సంస్థయినా చట్టపరమైనప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ఫిర్యాదు చేయడం.సదరు పత్రికా యాజమాన్యానికి లీగల్ నోటీసులు పంపడం.కోర్టులో సివిల్ లేదా క్రిమినల్ డెఫమేషన్ దావా వేయడం.ఈ మార్గాలను వదిలేసి, గూండాల మాదిరిగా ఇంటికి వెళ్లి దాడి చేయడం నేరపూరిత చర్య. బాధ్యతాయుతమైన విద్యాసంస్థలు నడిపేవారు ఇలాంటి దౌర్జన్యాలకు పాల్పడటం వారి అధికార గర్వానికి నిదర్శనం. **ప్రశ్నార్థకమవుతున్న జర్నలిస్టుల భద్రత** పోలీసుల నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారా? పట్టపగలు ఒక విలేకరి ఇంటిపై దాడి జరిగితే నిందితులను అరెస్ట్ చేయడంలో జాప్యం ఎందుకు జరుగుతోందని జర్నలిస్ట్ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి.అక్రమాలను ప్రశ్నించే జర్నలిస్టులకే రక్షణ లేకపోతే, సామాన్యుల పరిస్థితి ఏమిటి? ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి ఐక్యపోరాటం అవసరం ఈ ఘటనపై రాష్ట్రవ్యాప్త నిరసనలకు జర్నలిస్ట్ సంఘాలు సిద్ధమవుతున్నాయి. జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాల్సిన అవసరాన్ని ఈ ఘటన మరోసారి గుర్తుచేసింది.**ముగింపు** అక్షరంపై అరాచకాన్ని సాగనివ్వకూడదు. విద్యాసంస్థల ముసుగులో ఫ్యాక్షనిజాన్ని పెంచిపోషిస్తున్న వారిని చట్టం ముందు నిలబెట్టాలి. గీతం కాలేజీ యాజమాన్యం చేసిన ఈ దాడిపై సమగ్ర విచారణ జరిపి, విలేకరికి న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని జర్నలిస్ట్ లు బాల చంద్ర నాయుడు, మాలపాటి శ్రీనివాసులు, మధు బాబు హెచ్చరిస్తున్నాయి.

# మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహంను ఎండోమెంట్ పరిధి నుంచి తొలగించాలి

**● తెలంగాణ మున్నూరుకాపు సంఘం (పటేల్స్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండా దేవయ్య పటేల్.**



**హైదరాబాద్ మన జనప్రగతి మే 03:-** కాచిగూడ లోని మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహంను ఎండోమెంట్‌పరిధి నుంచి తొలగించి మున్నూరుకాపులకు అప్పగించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని తెలంగాణ మున్నూరుకాపు సంఘం (పటేల్స్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండా దేవయ్య పటేల్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం మున్నూరుకాపు పటేల్స్ ప్రతినిధి బృందంతో ఆయన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (బీసీ సంక్షేమం, అభివృద్ధి) వి.హనుమంతరావును కలిసి వినతి పత్రం అందజేశారు. అనతంతరం వి. హనుమంతరావు ను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం ఎండోమెంట్ పరిధిలో ఉండటంతో విద్యార్థుల సంక్షేమం, హాస్టల్ అభివృద్ధి పనులు నిలిచిపోతున్నాయని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. ఎండోమెంట్ పరిధి నుంచి తొలగించే వరకు దేవాదాయ శాఖ ఈఓ స్థానంలో ట్రస్ట్ బోర్డు ను ఏర్పాటు చేసి మున్నూరుకాపులకు అప్పగించాలని ఆయన కోరారు. ఈ విషయంలో మున్నూరుకాపు భీష్మపితామహులు వి.హనుంతరావు చొరవ తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఆర్.వి.మహేందర్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బి. రాజారామ్, యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి.రాజ్ కుమార్ పటేల్, పి. పోచాలు శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు



**రాజంపేట మన జనప్రగతి మే 03:-** రైల్వే కోడూరు నియోజకవర్గం గంగరాజుపురం గొల్లపల్లి గ్రామంలో స్థానికులు ప్రముఖ వ్యాపారవేత్త (ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ బెంగుళూరు) గోపి నూతన గృహప్రవేశ కార్యక్రమం మరియు స్థానిక అమ్మవారి జాతర సందర్భంగా గోపి ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి హాజరైన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ సందర్భంగా గ్రామస్తులు, అభిమానులు ఆయనను ఆత్మీయంగా స్వాగతించారు.

# మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాథ వృద్ధునికి అంత్యక్రియలు



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి మే 03:-**మండలంలోని అన్నవరం లో వేమిరెడ్డి యల్లారెడ్డి అనే వృద్ధుడు అనారోగ్యం చేత మరణించగ అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరూ ముందుకు రాకపోవడంతో స్థానికులు ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి ఆదివారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, సభ్యులు అశోక్ కుమార్, అహమ్మద్ హుస్సేన్, కమల్ భాష తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి పనిచేసే కార్యకర్తలకు పార్టీలో గుర్తింపు



**హైదరాబాద్ మన జనప్రగతి మే 03:-** పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలు తగిన గుర్తింపు ఎప్పటికి ఉంటుందని టిడిపి జాతీయ పొలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నరసింహులు అన్నారు. పొలిట్ బ్యూరో సభ్యునిగా శనివారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆర్టీసీ కార్మిక పరిషత్ ప్రధానకార్యదర్శి, జేఏసీ కో కన్వీనర్ బి. యాదగిరి ఆధ్వర్యంలో పార్టీ ప్రతినిధులు ఆయనను సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో పార్టీ నేతలు ఎంకే బోస్, బి.యాదగిరి, ధనరాజ్, సుదర్శనం, ఇంద్రమోహన్, తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణ ప్రభుత్వ లక్ష్యం




**హైదరాబాద్ మన జనప్రగతి మే 03:-** శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని డీజీపీ సి.వి. ఆనంద్ ఐపీఎస్ అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు నూతనంగా డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సివి ఆనంద్ ను కలిసి అభినందనలు తెలియజేశారు. ఆర్. లక్ష్మణ్ యాదవ్, పుల్ల నారాయణస్వామి, తోలుపునూరి కృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# హిందువుల ఐక్యతే దేశానికి శ్రీరామ రక్ష...

**● ఆర్ఎస్ఎస్ విభాగ్ సంపర్క ప్రముఖ్ కుమ్మరి కుంట సుధాకర్ జీ.**

**తిమ్మాపూర్,మన జనప్రగతి మే 03:-**శ్రీ వెంకటెశ్వర స్వామి హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో సుందరగిరి ఉప మండల కేంద్రంలో ఘనంగా హిందూ సమ్మేళనం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన ఆర్ఎస్ఎస్ విభాగ్ సంపర్క ప్రముఖ్ కుమ్మరికుంట సుధాకర్ జీ మాట్లాడుతూ, హిందువుల ఐక్యతే దేశానికి శ్రీరామ రక్ష అన్నారు. సనాతన ధర్మ పరిరక్షణకు హిందూ ఐక్యత అత్యంత అవసరమని, కుల మరియు ప్రాంతీయ విభేదాలను పక్కనపెట్టి హిందువులందరూ ఒకే కుటుంబంగా భావించాలని పిలుపునిచ్చారు.రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపనకు వంద సంవత్సరాలు పూర్తయ్యాయని, ఈ కాలంలో సంఘం దేశహితం, మాతృభూమి సేవ, హిందూ సంస్కృతి పరిరక్షణ కోసం నిరంతరం పనిచేసిందన్నారు. వందేళ్ల ఉత్సవాల భాగంగా 'పంచ పరివర్తన్' దిశగా సమాజంలో మార్పు తీసుకురావడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు.సామాజిక సమరసత, సంస్కృతి-సాంప్రదాయాల పరిరక్షణ, పర్యావరణ సంరక్షణ, కుటుంబ ప్రబోధన్, పౌర నియమావళి వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా సంఘం కృషి చేస్తోందన్నారు. ముఖ్య అతిథి శ్రీ శ్రీ శ్రీ సనకసనంద మహారాజ్ స్వామి, మహిళా వక్త తిప్పర్తి రమాదేవి లు మాట్లాడుతూ, సనాతన ధర్మం, సంస్కృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. దేశభక్తి, జాతీయ భావం పెంపొందించుకోవాలని, విదేశీ ప్రభావాలను ఎదుర్కొనేందుకు సమాజంలో హిందూ ఐక్యత అవసరమని సూచించారు.

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
04 -05-2026



# బాల్య మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**పాణ్యం మన జనప్రగతి మే 03:**-బాల్యమిత్రుడు ఆదినారాయణ కుటుంబానికి తోటి స్నేహితులు ఆదివారం రూ 1,31,000 నగదును అతని భార్య రాధమ్మ కు అందజేయడం జరిగినది. ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ బిసి సున్నిపెంట 1997-1998 బ్యాచ్ కు చెందిన ఆదినారాయణ అనారోగ్యంతో మరణించడం వలన తోటి స్నేహితులు ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం కోసం తమ వంతు రూ 1,31,000 నగదును అతని భార్య కు అందజేయడం జరిగినది. భవిష్యత్తులో ఏదైనా అవసరమైతే మా వంతు సహాయం చేస్తామని ఆమెకు వారు భరోసా ఇచ్చారు. వారు చేసిన సహాయానికి ఆమె ధన్యవాదాలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో అప్సర్ భాష, పరమేష్, మధు, బాలకృష్ణ, హరి ,రాజు, వీరయ్య, ఈశ్వరయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేదింటి ఆడబిడ్డ పెళ్లికి సహాయం చేయడం మా కుటుంబ సంప్రదాయం....

**- ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి....**



**ఆదోని మన జనప్రగతి మే 03:-** ఆర్థిక సాయం. అందజేత మండల పరిధిలోనికపటి.గ్రామానికి చెందిన. జ్యోతి. గోపాల్. దంపతుల. కుమార్తె. వివాహానికి ముందుగా మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి ఆర్థిక సాయం.అందజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పేదింటి ఆడబిడ్డకు. ఆర్థిక సాయం. అందించడం తమ కుటుంబ సాంప్రదాయమని తెలిపారు. కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. వైస్సార్సీపీ. నాయకులు. చంద్రశేఖర్ గౌడ్. దక్షిణామూర్తి స్వామి. శాంతి. తదితరులు పాల్గొన్నారు.

## కపటి గ్రామంలో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన విఆర్ఓ రంగమ్మ




**ఆదోని మన జనప్రగతి మే 03:**-ఆదోని.మండల. పరిధిలో. కపటి గ్రామం లో మీ భూమి మీ హక్కు పట్టాదారు పాస్ బుక్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా. వీఆర్వో రంగమ్మ. ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రభుత్వ రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో. టిడిపి.నాయకులు. జీవన్న.మహాదేవప్ప. తదితరులు పాల్గొనడం జరిగింది.


## శ్రీ చౌదేశ్వరీదేవికి ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి



**నంద్యాల మన జనప్రగతి మే 03:-** నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం నందవరంలో వెలసిన శ్రీ చౌదేశ్వరీ దేవి అమ్మవారికి టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు, పాలకమండలి సభ్యులు బైరెడ్డి రాజశేఖరరెడ్డికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకగా ప్రధాన అర్చకులు రామకృష్ణ శర్మ బైరెడ్డి చే శ్రీ చౌదేశ్వరీదేవి అమ్మవారికి కుంకుమర్చన, అలంకరణ దర్శనం చేయించి, ఆశీర్వచనం చేశారు. అనంతరం తీర్థ ప్రసాదం అందించి శేష వస్రంతో బైరెడ్డి రాజశేఖరరెడ్డిని సన్మానం చేశారు.

# వికలాంగులు కాదు - విభిన్న ప్రతిభావంతులు

**● పదవతరగతి ఫలితాల్లో దివ్యాంగుల ఉత్తమ ప్రతిభ**




**పులివెందుల మన జనప్రగతి మే 03:-** ఇటీవల వెలువరించిన పదవతరగతి పబ్లిక్ పరీక్షలలో పులివెందుల మండలం బ్రాహ్మణపల్లి హైస్కూలులోని సెకండరీ భవిత సెంటర్ లో చదువుకుంటూ, ఈఏడాది పదవతరగతి పబ్లిక్ పరీక్షలు రాసిన ఇద్దరు మానసిక దివ్యాశీగులైన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ ప్రదర్శించి ఉత్తీర్ణులైనట్లు దివ్యాంగుల ప్రత్యేక విద్యా సహాయకులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి తెలిపారు. బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన చశీడ్లూరు దీపికారెడ్డి, ఇప్పట్ల గ్రామానికి చెందిన మేడిశెట్టి వెంకటహర్ష అనే దివ్యాంగులైన విద్యార్థులు బ్రాహ్మణపల్లె జిల్లా పరిషత్ హైస్కూల్లో ఉన్న సెకండరీ భవిత సెంటర్ లో చదువుకుంటూ, పదవతరగతి పబ్లిక్ పరీక్షలలో సహాయకుని ( స్క్రైబ్ ) ద్వారా పరీక్షలకు హాజరై, మంచి మార్కులు సాధించి ఉత్తీర్ణులైనట్లు పేర్కొన్నారు.అన్నిఅవయవాలు సక్రమంగా ఉన్న సకలాంగులైన విద్యార్థులతో సమానంగా, విభిన్నప్రతిభావంతులైన ఈవిద్యార్థులు ప్రత్యేక విద్యాబోధన ద్వారా ఉత్తీర్ణత సాధించడం పట్ల జిల్లా సహిత విద్యా కోఆర్డినేటర్ రమణమూర్తి, బ్రాహ్మణపల్లె హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మార్తమ్మ, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ రఘునాథరెడ్డి తదితరులు ప్రత్యేక ప్రతిభావంతులైన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి



**తిరుపతి మన జనప్రగతి మే 03:** ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో మే 4వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. పోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు ఇంచార్జి కమిషనర్ శారదా దేవి తెలియజేశారు.

# బ్రహ్మోత్సవాలు వైభవంగా ముగింపు భక్తుల భారీ స్పందన



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జన ప్రగతి మే 03:-** కమలాపురం మండలం రామాపురం పుణ్యక్షేత్రంలో శ్రీ మహాలక్ష్మి మోక్షనారాయణస్వామి, శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. ఏప్రిల్ 29 నుంచి మే 3 వరకు ఐదు రోజులపాటు జరిగిన ఈ ఉత్సవాల్లో విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పూజలు, హోమాలు, దైవ దర్శనాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. చివరి రోజు వేదపండితుల ఆధ్వర్యంలో మహా పూర్ణాహుతి నిర్వహించగా, అనంతరం మహా కుంభాభిషేకం జరిగింది. దేవాలయ ఈశాన్య తటాకంలో నిర్వహించిన చక్రస్నానంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం వాహన ఊరేగింపులు, కోలాటం, చెక్కభజనలు, బృందావన నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బండలాగుడు పోటీలను నిర్వహించి విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు అవసరమైన సౌకర్యాలను నిర్వాహకులు సమకూర్చగా, స్థానికులు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**● తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**

**● చమర్తి " ఇంటింటికి తెలుగుదేశం పార్టీ " కార్యక్రమం**



**రాజంపేట. మన జనప్రగతి మే 03:-** ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకుని వారికి సేవ చేయడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు రాజంపేట పట్టణం 8వ వార్డు నందు ఆదివారం పర్యటిస్తూ ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని పార్టీ ముఖ్య నాయకులతో కలిసి చమర్తి జగన్ మోహన్ రాజు నిర్వహించారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి నేరుగా సంక్షేమ ఫలాలు అందజేస్తున్నామని జగన్ మోహన్ రాజు తెలియజేశారు.అంతకు ముందు వార్డు నందు పర్యటిస్తూ ఇంటింటికి తిరుగుతూ ప్రజలతో మాట్లాడుతూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ పథకాల పంపిణీ పై చమర్తి జగన్ మోహన్ రాజు ఆరా తీశారు.అదేవిధంగా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు సమర్ధవంతంగా చేరేలా కృషి చేస్తున్నామని చమర్తి తెలిపారు. వార్డు ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార మార్గానికీ జగన్ మోహన్ రాజు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సి సుధాకర్/మాజీ పట్టణ అధ్యక్షులు సంజీవరావు పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు/పట్టణ ప్రధాన కార్యదర్శి అడపాల శ్రీనివాసులు వార్డు అధ్యక్షులు రవికుమార్ శెట్టి మున్సిపల్ కౌన్సిలర్లు గుగ్గిళ్ళ చంద్రమౌళి మీసాల వెంకటసుబ్బయ్య రాజేష్ మాజీ కౌన్సిలర్లు మనుబోలు వెంకటేశ్వర్లు మాజీ రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్ అధ్యక్షులు పీరు సాహెబ్ యువ నాయకులు మహమ్మద్ అలీ అంజిబాబు ప్రముఖ డాక్టర్ నవీన్ కుమార్,రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు,తెలుగు యువత పట్టణ అధ్యక్షులు నూగల రమేష్ బాబు ఎద్దుల బాలాజీ నాయుడు జానీ బాష పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి ఎస్కే కరీమ్ సునీల్ శెట్టి ఎన్టీఆర్ కేశవ శంకరయ్య ఆచారి నాగ ముని ఆచార్ టైలర్ వంశీ రామయ్య నీలి చెంగారావు ఎన్టీఆర్ కేశవ షేక్ సిద్ధిక్ డైరెక్టర్ పరుశురాం నాయుడు మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ విద్యా సంస్థలను రాష్ట్రము నుంచి తరిమి కొట్టాలి

**● జర్నలిస్ట్ మీద దాడి చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, కళాశాల గుర్తింపు ను రద్దు చేయాలి ● రాష్ట్ర ప్రభుత్వంకు,డా.పోతుల నాగరాజు డిమాండ్**




**అనంతపురం మన జనప్రగతి మే 03:-** రాష్ట్రములో పాలకుల అండతో కార్పొరేట్ యాజమాన్యం, సిబ్బంది విద్యార్థుల మీద, తల్లి తండ్రుల మీద, విద్యార్థి నాయకుల మీద, జర్నలిస్ట్ ల మీద దాడులు చేస్తూ ఒక మాఫియాను ఈ కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యం నడుపుతూ ఎలాంటి విలువలు లేని వీరు కేవలం వ్యాపారం కోసం తప్పా ప్రజలకు వీరి వలన ఎలాంటి ప్రయోజనం లేకుండా రాష్ట్రము ఒక టెర్రర్ ను సృష్టిస్తూ విద్యా సంస్థలను నడుపుతూ ఉన్నారు. వీరికి పరోక్షంగా రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పత్రిక యాజమాన్యం సహకరిస్తూ పేద ప్రజల జీవితాలతో ఆడుకొంటున్నారు. వీరికి ఎలాంటి ప్రేమ విద్యార్థుల మీద లేదు కేవలం వారి తల్లి తండ్రులు కట్టే పీజుల మీద ఉందే వ్యామోహం తప్పా ఇలాంటి విద్యా సంస్థ ల వలన రాష్ట్ర భవిష్యత్తు ప్రజల భవిష్యత్తు ప్రమాదం లో పడే పరిస్థితి ఉంది. ఇప్పటికి అయినా ప్రభుత్వం ఇలాంటి వారిని కట్టడి చేసి సరైన నిబంధనలు అమలు చేసి, అధికారులకు పూర్తి అధికారం అప్పగించి విద్యా వ్యవస్థ ను కాపాడాలని ఇలాంటి గుండా గిరికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకొని శాంతి భద్రతలను పరిరక్షించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధి గా పని చేయాలని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు,పోతుల నాగరాజు ప్రభుత్వంను డిమాండ్ చెస్తున్నారు.

## ఎస్.టి కాలనీకి సూచిక బోర్డు ప్రారంభించిన ఏరుకుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ వర్మ ఏ.పీ.జి.వై.ఎస్.ఎస్ జిల్లా అధ్యక్షుడు కిల్లా విజయ్ కుమార్




**పీలేరు మన జనప్రగతి మే 03:-** పీలేరు మండలంలోని అగ్రహారం పంచాయతీ పరిధిలోని ఆరేంవారిపల్లి ఎస్.టి కాలనీ సమీపంలో ఆదివారం సూచిక బోర్డు ఏర్పాటు చేశారు.. ఏ.పీ.జి.వై.ఎస్.ఎస్ జిల్లా అధ్యక్షుడు కిల్లా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏ.పీ.జి.వై.ఎస్.ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీనివాసులు, సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు జానం గంగిరెడ్డి, ఆంధ్రప్రదేశ్ ఆదివాసి ఎరుకల సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ వర్మ హాజరై బోర్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గతంలో ఆరేంవారిపల్లి సమీపంలోని ఎస్.టి కాలనీకి గుర్తింపు లేకపోవడం వల్ల ప్రజలు కాలనీకి చేరుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని తెలిపారు.ప్రత్యేకంగా సూచిక బోర్డు లేకపోవడం వల్ల కాలనీ స్థానాన్ని గుర్తించడం కష్టంగా ఉండేదని పేర్కొన్నారు. ఈ సమస్యను కాలనీవాసులు ఏ.పీ.జి.వై.ఎస్.ఎస్ నాయకుల దృష్టికి తీసుకువెళ్లగా, వారు స్పందించి కాలనీవాసుల అభిప్రాయాన్ని గౌరవిస్తూ సంఘం సొంత ఖర్చులతో "ఆరేంవారిపల్లి ఎస్.టి కాలనీ" పేరుతో సూచిక బోర్డు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ చర్యతో కాలనీవాసులకు సౌలభ్యం కలగడంతో పాటు, కాలనీకి ఒక ప్రత్యేక గుర్తింపు లభించిందని నాయకులు పేర్కొన్నారు.భవిష్యత్తులో కూడా గిరిజన ప్రాంతాల అభివృద్ధికి సంఘం కట్టుబడి పనిచేస్తుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, గిరిజన మహిళలు, పెద్దబ్బ తదితరులు పాల్గొన్నారు.

## పలువురు కుటుంబాల్లో వివాహాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ



**పత్తికొండ, మన జనప్రగతి మే 03 :-** పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ పత్తికొండ, తుగ్గలి, ప్యాపిలి మండలాల్లో పలు కుటుంబాల్లో జరిగిన వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.పత్తికొండ పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది పాటిల్ ఎల్లారెడ్డి తమ్ముడు లక్ష్మీకాంత్ రెడ్డి కుమారుడి వివాహానికి కర్నూలు ఖ.గా.= కన్వెన్షన్‌లో పాల్గొన్నారు. అలాగే క్రిష్ణగిరి మండలం ఆలంకొండ గ్రామానికి చెందిన వైఎస్ఆర్ పార్టీ కార్యకర్త తలారి శ్రీనివాసులు కుమార్తె వివాహానికి డోన్ పట్టణంలో హాజరయ్యారు.పత్తికొండ మండలం పందికోన గ్రామానికి చెందిన ముద్దినేని మునిస్వామి కుమార్తె వివాహానికి, పత్తికొండ పట్టణం దాదిరెడ్డి మహేశ్వర్ రెడ్డి కుమారుడి వివాహానికి ఎం కన్వెన్షన్‌లో పాల్గొన్నారు. అదేవిధంగా కొమ్ము నాగేష్ కుమారుడి వివాహానికి కూడా హాజరయ్యారు.తుగ్గలి మండలం గిరిగేట్ల గ్రామానికి చెందిన తట్టికంటి పెద్ద రంగప్ప కుమారుడి వివాహానికి, పగిడిరాయి గ్రామానికి చెందిన సాను శివకుమార్, మార్సికం ఓబులేసు కుమారుల వివాహాలకు శ్రీదేవమ్మ హాజరై ఆశీర్వచనాలు అందించారు.ప్యాపిలి మండలం బూరుగల గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో బాకెన్న దస్తగిరి కుమారుడి వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.అనంతరం అదే గ్రామంలో నడిపి సుంకన్న కుమార్తెలు శాన్వి, నిషికల కేశఖండన ఆహ్వాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ దొనకొండ గంగమ్మ తల్లి జాతరలో ఘనంగా ఎద్దుల పోటీలు



**కడప మన జనప్రగతి మే 03:-** కడప నగరం పొట్లంపల్లె లో శ్రీ దొనకొండ గంగమ్మ తల్లి జాతర సందర్భంగా ఆదివారం ఘనంగా ఎద్దుల పోటీలు పాలకొండ దేవస్థానం చైర్మన్ బుర్రి రెడ్డయ్య యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎద్దుల పోటీలలో వివిధ జిల్లాల నుంచి పాల్గొన్నారు. రాజులు పోటీలలో గెలుపొందిన ఎద్దుల యజమానులకు తగిన బహుమతులు ఇచ్చి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా శ్రీ దొనకొండ గంగమ్మ తల్లి జాతరను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలు కోరారు ఈ జాతరలో తల్లి ఆశీస్సులు పొందాలని భక్తులను కోరారు. గ్రామ ప్రజలు రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
04 -05-2026

# శ్రీ చైతన్య టాపర్ విద్యార్థులకు సత్కారం

**• అభినందించిన టీ.డి.పి రాజంపేట పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు యస్.ప్రసాద్ బాబు**



**రాయచోటి స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి మే 03:**-రాయచోటి,గాలివీడురోడ్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 10వ తరగతిలో జిల్లా స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన శ్రీ చైతన్య విద్యార్థులను సుఖవాసి ప్రసాద్ బాబు ఘనంగా సత్కరించింది అభినందనలు తెలిపారు. విద్యార్థులకు శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి పేరుపేరునా అభినందించారురాత్రింబవళ్ళు కష్టపడి మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు శ్రీ చైతన్య విద్యాసంస్థకు ఉపాధ్యాయులకు గర్వకారణంగా నిలిచారని కొనియాడారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ, భవిష్యత్తులో మరింత కష్టపడి ఉన్నత లక్ష్యాలను సాధించి ఉత్తమ పౌరులుగా పేరుతెచ్చు కోవాలని ఆశీర్వదించారు.ఇంతటి ఉత్తమ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను ఆయన కొనియాడారు.భవిష్యత్తులో కూడా శ్రీ చైతన్య విద్యాలతుల ప్రతిభ జిల్లా స్థాయిలో కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చైతన్య విద్యాసంస్థల ప్రాంతీయ సంచా లకులు పి.మహబూబ్ బాషా ప్రిన్సిపాల్స్ శివార్జునరెడ్డి, లక్ష్మీప్రసన్న,రాధిక,నరేంద్ర విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు పార్టీ ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రజా హక్కుల పరిరక్షణకు ప్రథమ ప్రాధాన్యత

**• అసాంఘిక కార్యక్రమాల అణిచివేతకు ప్రజలు సహకరించాలి: పులివెందుల అర్బన్ సీఐ శ్రీరామ్**



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి మే 03:**- ప్రజా హక్కుల పరిరక్షణకు ప్రథమ ప్రాధాన్యతనిస్తామని, అసాంఘిక కార్యక్రమాల అణిచివేతలో ప్రజలు తమ వంతు సహకారాలు అందించాలని పులివెందుల అర్బన్ సిఐ శ్రీరామ్ పేర్కొన్నారు.ఆదివారం పులివెందుల అర్బన్ స్టేషన్ నందు వివిధ సమస్యల పరిష్కారం కోసం తనను ఆశ్రయించినటువంటి ప్రజలకు భరోసా కల్పిస్తూ సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేశారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజల హక్కుల పరిరక్షణ పోలీసుల బాధ్యత అని వాటి సంరక్షణలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా వెనకడుగు వేసే ప్రసక్తే లేదని అదేవిధంగా అసాంఘిక కార్యక్రమాలను అణిచివేయడానికి బాధ్యత గల పౌరులు ప్రజలు పోలీసులకు సమాచారం ఇచ్చి మంచి సమాజ నిర్మాణానికి సహకరించాలని తెలియజేశారు.

# నీటి గుంతలో పడి తాడిపత్రి యువకుడి మృతి




**సింహాద్రిపురం మన జనప్రగతి మే 03:**-సింహాద్రిపురం మండల పరిధిలోని దిద్దెకుంట గ్రామంలో ప్రమాదవశాత్తు నీటి గుంతలో పడి ఒక యువకుడు మృతి చెందిన విషాద ఘటన చోటుచేసుకుంది.మృతుడు తాడిపత్రి పట్టణానికి చెందిన వల్లేపు హరి (20)గా గుర్తించారు.పోలీసులు మరియు ఫైర్ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం, తాడిపత్రికి చెందిన వల్లేపు హరి,తండ్రి రామాంజనేయులు,దిద్దెకుంట గ్రామంలో జరుగుతున్న ఒక ఫంక్షన్‌కు హాజరయ్యేందుకు వచ్చారు.ఈ క్రమంలో అక్కడ ఉన్న ఒక నీటి గుంత వద్దకు వెళ్లగా,ప్రమాదవశాత్తు అందులో పడిపోయారు. హరికి ఈత రాకపోవడంతో నీట మునిగి ప్రాణాలు కోల్పోయారు.ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే పులివెందుల ఫైర్ స్టేషన్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు.లైఫ్ బాయ్,రోప్స్ మరియు పాతాళ భైరవి వంటి రెస్క్యూ పరికరాల సహాయంతో సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు.తీవ్ర ప్రయత్నాల తర్వాత యువకుడి మృతదేహాన్ని నీటి నుండి బయటకు తీసి,తదుపరి చర్యల నిమిత్తం పోలీసులకు స్వాధీనం చేశారు.ఈ సహాయక చర్యల్లో పులివెందుల ఇంచార్జ్ ఫైర్ ఆఫీసర్ రవీంద్రారెడ్డి,లీడింగ్ ఫైర్ మాన్ జగన్నాథరెడ్డి, డ్రైవర్ ఆపరేటర్ బుజ్జిబాబు, ఫైర్ మాన్ సూర్యనారాయణ రెడ్డి,హోంగార్డులు జై సింహారెడ్డి,జాన్ కుమారు తదితరులు పాల్గొన్నారు.ప్రస్తుతం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.శుభకార్యానికి వచ్చి యువకుడు మృత్యువాత పడటంతో తాడిపత్రి మరియు దిద్దెకుంట గ్రామాల్లో విషాద ఛాయలు అలముకున్నాయి.

# భక్తిశ్రద్ధలతో అంకాలమ్మ తల్లికి చల్ల బోనాలు కార్యక్రమం





**పులివెందుల అర్బన్ మన జనప్రగతి మే 03:**-పట్టణంలో అమ్మవారు ఎక్కువగా ఉన్నందున, అమ్మవారిని చల్లబరిచేందుకు చల్ల బోనం సమర్పించుటకు దేవర కమిటీ పిలుపుమేరకు మహిళలు భక్తిశ్రద్ధలతో అంకాలమ్మ తల్లికి చల్ల బోనాలు సమర్పించారు. పట్టణంలోని శ్రీ కృష్ణ దేవరాయ బలిజ సంఘం దగ్గర నుంచి బ్యాండ్ వాయిద్యాలతో మహిళలు మట్టికుండలో నైవేద్యం నెత్తిన పెట్టుకొని పట్టణ పురవీధుల గుండా ఊరేగింపుగా అంకాలమ్మ తల్లి ఆలయం వద్దకు చేరుకొని అంకాలమ్మ తల్లికి చల్ల బోనాలు సమర్పించారు. అనంతరం బంగారు బజార్ లో ఉన్న నడివీధి పెద్దమ్మ తల్లి, అలవలపాడు రోడ్డులో ఉన్న పోలేరమ్మ తల్లి,అలాగే రిజిస్టర్ కార్యాలయశీ,రోటరీ పురం లో ఉన్న గంగమ్మ తల్లి లకు మహిళలు భక్తిశ్రద్ధలతో చల్ల బోనాలు సమర్పించారు. పట్టణంలో ప్రజలకు అమ్మవారు ఎక్కువగా పోస్తున్నడంతో అమ్మవార్లకు చల్ల బోనం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు దేవర కమిటీ సభ్యులు తెలిపారు.చల్ల బోనం కార్యక్రమం నిర్వహించడం వల్ల అమ్మవారు శాంతించడం జరుగుతుందని ఒక నమ్మకమని వారు తెలిపారు.



# అక్షరంపై అగని దాడులు.. విలేఖరిపై రౌడీల దాడి కలకలం

**• అక్రమాలు వెలుగులోకి తెచ్చినందుకు ప్రతీకారం**

**• అర్ధరాత్రి ఇంటిపై దాడి,కుటుంబం ముందే దౌర్జన్యం**

**• దళిత జర్నలిస్టుపై కులదూషణలు,హింసపై ఆగ్రహం**

**• బాధ్యుల అరెస్టు,రక్షణ కల్పించాలని తొండూరు విలేకరులు డిమాండ్**

**తొండూరు మన జనప్రగతి మే 03:**- అనంతపురం జిల్లాలో కలం పట్టిన చేయిపై గూండాలు దాడి చేయడం సంచలనం సృష్టించింది. 'మనం' దినపత్రిక విలేఖరి లక్ష్మీనారాయణపై శనివారం అర్ధరాత్రి దుండగులు ఇంటిపైకి దూసుకెళ్లి దాడి చేశారు. భార్యా పిల్లల ముందే విచక్షణారహితంగా కొట్టి బెదిరింపులకు పాల్పడ్డారు.శ్రీ గీతం జూనియర్ కళాశాలలో జరుగుతున్న అక్రమాలను బయటపెట్టినందుకు ఈ దాడి జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వివరణ ఇవ్వాల్సిన యాజమాన్యం రౌడీయిజానికి దిగడాన్ని పత్రికా వర్గాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి.దాడి సమయంలో దుండగులు కులం పేరుతో దూషిస్తూ అవమానకరంగా ప్రవర్తించినట్లు సమాచారం. దళిత విలేఖరిపై ఈ విధంగా దౌర్జన్యం జరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. జిల్లాలో చట్టవ్యవస్థపై ప్రజలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.ఈ ఘటనపై తొండూరు ప్రాంత పత్రికా విలేఖరుల సంఘాలు,సీనియర్ జర్నలిస్టులు ఆగ్రహం వ్యక్తం చేశారు. "వార్తలో తప్పు ఉంటే చట్టపరంగా ఎదుర్కోవాలి గానీ, గూండాలను పంపి దాడులు చేయడం దారుణం" అని మండిపడ్డారు.దాడికి పాల్పడిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలని, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, సంబంధిత విద్యాసంస్థ అనుమతులు రద్దు చేయాలని, బాధిత కుటుంబానికి పోలీస్ రక్షణ కల్పించాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు.విలేఖరిపై దాడి ప్రజాస్వామ్యంపై దాడేనని పేర్కొంటూ, దోషులకు శిక్ష పడే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# పెన్నహోబిలం క్షేత్రంలో వైభవంగా హనుమంత వాహన సేవ







**ఉరవకొండ మన జనప్రగతి మే 03:** అనంతపురం జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి స్వామివారు హనుమంత వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు.**ఘనంగా ఊరేగింపు:** బ్రహ్మోత్సవాల షెడ్యూల్ ప్రకారం నిర్వహించిన ఈ వాహన సేవలో ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించారు. మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ స్వామివారు హనుమంత వాహనంపై మాడ వీధుల్లో ఊరేగారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి హారతులు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తి, బలం, ధైర్యానికి ప్రతీక అయిన హనుమంత వాహనంపై స్వామివారిని దర్శించుకోవడం వల్ల శక్తి, విజయాలు సిద్ధిస్తాయని భక్తుల విశ్వాసం.ఈ కార్యక్రమంలో ఉభయదారులు గుర్రం సుధాకర్, గుర్రం రవీంద్రనాథ్ (కీ.శే. గుర్రం శ్రీరాములు, రంగనాయకమ్మ కుమారులు), ఆమిద్యాల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అలాగే ఆలయ చైర్మన్ రేగటి నాగరాజు, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ అర్చకులు,ద్వారక నాథ చార్యులు, గుండు రావు, మయూరంబాలాజీ కార్యనిర్వహణాధికారి యస్. రమేష్ బాబు, ఆలయ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది ఈ వేడుకను పర్యవేక్షించారు.

# నెల్లూరు పచ్చదనం కోసం మొక్కల యజ్ఞం

**• ఒక్క పైసా ప్రభుత్వ సొమ్ము వాడలేదు • ప్రభుత్వ నిధులు లేవు**

**• అంతా స్నేహితుల సహకారమే • మొక్కల పెంపకంపై మంత్రి క్లారిటీ**




**నెల్లూరు మన జనప్రగతి మే 03:**-నెల్లూరు ను పచ్చని నందనవనంగా మార్చాలన్న లక్ష్యంతో చేపట్టిన మొక్కల యజ్ఞంపై వివరాలు కావాలంటే ఆర్టీఐ ద్వారా సమాచారం తెలుసుకోవాలని విమర్శకులకు రాష్ట్ర పురపాలక ,పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సూచించారు .మూలపేటలో ప్లాంటేషన్ ను ఆదివారం అయన పరిశీలించారు .ఏపుగా పెరుగుతున్న చెట్టును మీడియాకు చూపించారు .మండుతున్న ఎండల నుండి ప్రజలకు ఉపశమనం కలిగించడమే ధ్యేయంగా సాగుతున్న ఈ గ్రీన్ సిటీ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం నుండి కానీ, మునిసిపల్ కార్పొరేషన్ నుండి కానీ ఒక్క పైసా కూడా తీసుకోలేదని స్పష్టం చేసారు.నా స్నేహితులు,పూర్వ విద్యార్థుల సహకారంతోనే ఈ భారీ కార్యక్రమాన్ని పూర్తి చేస్తానన్నారు.విమర్శలు మాని RTI ద్వారా వివరాలు సేకరించి విషయం తెలుసుకోవాలన్నారు . భవిష్యత్తులో కూడా సొంత వనరులతోనే నగరాన్ని పచ్చదనంతో నింపుతానని, పర్యావరణ పరిరక్షణలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు .

# నూతన వధూవరులను ఆశీర్వదించిన చిరుమర్తి



**రామన్నపేట మన జనప్రగతి మే 03:**రామన్నపేట మండలం సరినేనిగూడెం గ్రామానికి చెందిన నీల నరసింహ కుమారుడి వివాహానికి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పోష బోయిన మల్లేశం జిల్లా నాయకులు వెల్లంకి మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి ఇంద్రపాలనగరం సర్పంచ్ గర్దాస్ విక్రమ్ వెల్లంకి సర్పంచ్ ఇడం రాదా శ్రీనివాస్ మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి అమర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన గర్దాస్ విక్రమ్ సర్పంచ్ ఇంద్రపాలన నగరం



**రామన్నపేట మన జనప్రగతి మే 03:**జేపీ గార్డెన్స్ లో జరిగిన ఇంద్రపాలనగరానికి చెందిన కూరెళ్ల నర్సింహా-మాధవిగార్ల కూతురు సాత్విక-రంజత్ కుమార్ ల వివాహం లో పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియచేసిన సర్పంచ్ గర్దాస్ విక్రమ్ఈ కార్యక్రమంలోఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి,రాస వెంకటేష్, రాజన్నగారి రమేష్, మంటి సరోజన రమేష్ మాజీ ఎంపీటీసీ ,గర్దాస్ కరుణాకర్ మాజీ ఏఎంసి డైరెక్టర్ ,సిరిపంగి గణేష్,ఈర్లపల్లి రమేష్,మంటి శంకర్, తంగేడిపల్లి ఎల్లయ్య,ఎడమ నర్సింహా తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్



**నర్సింహులపేట మన జనప్రగతి మే 03:** నర్సింహులపేట మండలం వంతడుపుల గ్రామానికి చెందిన బానోత్ వెంకన్న నాయక్- భద్రమ్మ గార్ల కుమారుడు రాజశేఖర్ -అనసూయ వివాహ వేడుకలో ఆదివారం పాల్గొని నూతన వధూవరులను డోర్నకల్ మాజీ శాసనసభ్యులను రెడ్యానాయక్ ఆశీర్వదించారు. డిఎస్ రాంసింగ్ నాయక్, సుధీర్ రెడ్డి, సర్పంచ్ వంశీ నాయక్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**నెక్కొండ మన జనప్రగతి మే 03:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన పలుసం సరోజన నర్సయ్య (రిటైర్డ్ ఆర్టీసీ కండక్టర్) దంపతుల కుమారుడు ముని సతీష్-మౌనిక ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్ నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి పలుసం రాములు పలుసం పూర్ణచందర్ నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ఉప్పల్ ప్రెస్ క్లబ్(పి,ఈ) ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం

● జర్నలిస్టులకు ఘన సన్మానం





**ఉప్పల్ మన జనప్రగతి మే 03:** ఉప్పల్ ప్రెస్ క్లబ్( ప్రింట్అండ్ ఎలక్ట్రానిక్ ) ఆధ్వర్యంలో ఆదివారం ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం ఘనంగా జరిగింది. చిలుకానగర్‌లోని నోవా బ్లాంకెట్ హాల్‌లో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వడ్డెపల్లి కిషోర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి, మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, ఉప్పల్ నియోజకవర్గ బీసీ జేఏసీ నాయకులు నేర్ధం భాస్కర్‌గౌడ్, చిల్కానగర్ సీనియర్ బిఆర్ఎస్ నాయకులు జల్లి మోహన్ లు విచ్చేశారు. ఈ సందర్భంగా స్థానికంగా జర్నలిస్టులను ఘనంగా సన్మానించి మెమొంటో డైరీ లను అందజేసి ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బీఆర్ఎస్ నాయకులు నేర్ధం భాస్కర్‌గౌడ్, జల్లి మోహన్ లు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. నిజాలను వెలికితీసి ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టులు నిరంతరం కృషి చేస్తున్నారని, వారి సేవలు సమాజానికి ఎంతో విలువైనవని అభినందించారు. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా మీడియా స్వేచ్ఛను కాపాడాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పలు రంగాల్లో విశేష కృషి చేసిన జర్నలిస్టులకు శాలువాలతో ఘనంగా సత్కరించారు. మెమంటోలను, డైరీలను అందచేశారు. కొంతమంది సీనియర్ పాత్రికేయులు తమ అనుభవాలను పంచుకుంటూ, యువ జర్నలిస్టులు నిజాయితీతో, బాధ్యతతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆనంద నర్సింహారెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ లు పయ్యావుల సంతోష్, కీర్తి సంతోష్ రాజ్, జీఎస్ నాగరాజు లతోపాటు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# హిందువుల ఐక్యతే శాశ్వత పరిష్కారం: సద్గురు మహదేవ్ స్వామీజీ పిలుపు







## సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి

**హిందూ ధర్మ పరిరక్షణ సమితి పోచమ్మకుంట బస్తి ఆధ్వర్యంలో ఘనంగా హిందూ ధర్మ సమ్మేళనం**

**హనుమకొండ, మన జనప్రగతి మే 03:** దేశంలో హిందువులు ఎదుర్కొంటున్న సామాజిక, సాంస్కృతిక సమస్యలకు సంఘటిత హిందూ సమాజంతోనే శాశ్వత పరిష్కారం సాధ్యమని ఆధ్యాత్మికవేత్త సద్గురు మహదేవ్ స్వామీజీ అన్నారు. శనివారం సాయంత్రం హనుమకొండ హనుమాన్ నగర్‌లోని దాసాంజనేయ స్వామి ఆలయ మైదానంలో సాయంత్రం ఆత్మకూర్ దేవేంద్ర చారి అధ్యక్షతన నిర్వహించిన హిందూ ధర్మ సమ్మేళనం అంగరంగ వైభవంగా జరిగింది. హిందూ ధర్మ పరిరక్షణ సమితి పోచమ్మకుంట బస్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం భక్తి, భవ్యతల సమ్మేళనంగా నిలిచింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన సద్గురు మహదేవ్ స్వామీజీకి కమిటీ సభ్యులు, జాగృతి మహిళలు కోలాటాల మధ్య, కరతాళ ధ్వనులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సద్గురు మహదేవ్ స్వామీజీ మాట్లాడుతూ.. హిందువుల ఐక్యతే భవిష్యత్తుకు బలమని స్పష్టం చేస్తూ, సనాతన ధర్మ విలువలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాల్సిన అవసరాన్ని ప్రాముఖ్యంగా ఉద్ఘాటించారు. మహిళల పాత్ర, కుటుంబ బాంధవ్యాల పరిరక్షణ, ధర్మ సంరక్షణలో సమాజం తీసుకోవాల్సిన బాధ్యతలపై ప్రేరణాత్మకంగా మాట్లాడారు. సమాజంలో సానుకూల మార్పు తీసుకురావాలంటే ఐక్యతే ప్రధాన మార్గమని హితవు పలికారు. దేశంలో హిందువులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారం సంఘటిత హిందూ సమాజ ద్వారానే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. హిందూ ధర్మం, భారతదేశం విడదీయరాని తత్వాలని, ఒకటి ఆత్మ అయితే మరొకటి దేహమని అన్నారు. హిందూ ధర్మం గొప్పతనం "కలిసి బ్రతకడం బ్రతకనివ్వడం" అనే విలువలలో ప్రతిఫలిస్తుందని చెప్పారు. ఇతర మతాలను కూడా ఆదరించి, ఆశ్రయం ఇచ్చిన విశాల హృదయం హిందూ ధర్మానిదేనని పేర్కొన్నారు. అయితే కాలక్రమేణా ఆశ్రయం పొందిన వారే ఆక్రమణ ధోరణితో హిందువులపై దాడులు, మత మార్పిడులు చేపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులను ఎదుర్కోవాలంటే హిందువులంతా ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అదే విధంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ విభాగ సంపర్క్ ప్రముక్ జూలపెల్లి కరుణాకర్ రావు, రాష్ట్ర సేవిక సమితి జిల్లా నాయకురాలు వాంకుడోత్ జ్యోతి తమ సందేశంలో ప్రపంచంలోనే అత్యున్నత కుటుంబ వ్యవస్థ, వైవాహిక సంప్రదాయాలు భారతదేశానికి ఉన్నప్పటికీ ప్రస్తుతం కుటుంబ విలువలు సవాళ్లను ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి సంఘటిత హిందూ సమాజం కృషి చేయాల్సిన అవసరం ఉందని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సత్కారాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అనంతరం వేలాదిగా తరలివంచిన భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ ప్రారంభం

**వేసవి ఎండలకు ఉపశమనం కలిగించేందుకు ప్రజలకు సేవా కార్యక్రమం**




**కల్లూరు, మన జనప్రగతి మే 03:** పట్టణంలోని అరోమా కాఫీ షాప్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని రెవిన్యూ శాఖ మంత్రి సోదరుడు రాష్ట్ర నాయకులు పొంగిలేటి ప్రసాద్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. తీవ్ర ఎండల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, ప్రతిరోజు మధ్యాహ్నం పూట ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. మొదటి రోజు మజ్జిగ దాతగా మున్సిపాలిటీ చైర్మన్ ధారావత్ మోహన్ వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు చల్లని పానీయాలు అందించడం ద్వారా ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడాలని కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా పెట్టుకున్నదని తెలిపారు. ప్రజలకు ఉపశమనం కలిగించే కార్యక్రమాన్ని ప్రతిరోజు కొనసాగించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపల్ చైర్మన్ దారావత్ మోహన్ నాయక్, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు, తక్కెలపాటి ప్రసాద్, పోట్రు అర్జున్ రావు, యాసా శ్రీకాంత్, 16వ వార్డు కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా దేవాదాయ శాఖ చైర్మన్ ధారా రంగ, లక్ష్మీపురం సర్పం చ్ రవీంద ర్, కేసర శ్రీనివాస్ రెడ్డి, బైర్ల కాం తారావు, పుల్లా చారి, తోట సుబ్బా రావు, పొన్నూరు వెంకటే శ్వరరావు, శీలం కృష్ణారెడ్డి, ధా రావత్ రవి, ధారావత్ వాసు, మాజీ వార్డు సభ్యు లు అఫ్రోజ్, దారా వత్ రవికు మార్, నల్లగట్ల పుల్లయ్య, రేపాకుల రామకృష్ణ, ఉబ్బన కరుణాకర్, గద్దం బాజీ, రెహమత్, హనుమ ంతు తదితర కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు.

# అలియాబాద్‌లో చలివేంద్రం ప్రారంభం

● విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్ పంపిణీ చేసిన సర్పంచ్ సనత్..

● ముఖ్య అతిథిగా ఎస్సై పవన్






**పరకాల రూరల్, మన జనప్రగతి మే 03:** పరకాల మండలం అలియాబాద్ గ్రామంలో గ్రామ ప్రజలు, బాటసారుల సౌకర్యార్థం శాతరాసి సుధాకర్ రావు జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ శాతరాశి సనత్ కుమార్ పటేల్ ఆధ్వర్యంలో పరకాల ఎస్సై పవన్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్‌ను అందజేశారు. సర్పంచ్ సనత్ కుమార్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. వేసవి కాలంలో పాఠశాలలు లేక విద్యార్థులు ఈతలకు పోవడంతో ప్రమాదాల బారిన పడుతున్నారని , మొబైల్ ఫోన్లకు అలవాటు పడకుండా క్రీడలపై ఆసక్తి పెంచేందుకు స్పోర్ట్స్ కిట్ పంపిణీ చేసినట్లు చెప్పారు. ప్రతిరోజూ విద్యార్థులతో కలిసి తాను కూడా మైదానంలో పాల్గొంటానని పేర్కొన్నారు. అలియాబాద్‌ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, గ్రామ ప్రజల సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తామని సర్పంచ్ తెలిపారు. ఇందులో గ్రామ వార్డు మెంబర్స్, పెద్ద మనుషులు, మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్ లు పాలుగోన్నారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యునిగా మామిళ్ళ సురేష్ నియామకం



**హనుమకొండ, మన జనప్రగతి మే 03:** జిల్లా కాంగ్రెస్ కమిటీలో నూతన నియామకాలు జరిగాయి. హనుమకొండ 31వ డివిజన్ (న్యూ శాయంపేట) కు చెందిన సీనియర్ నాయకులు మామిళ్ళ సురేష్ ను హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యునిగా నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సురేష్ సేవలను గుర్తించిన జిల్లా నాయకత్వం ఆయనకు ఈ కీలక బాధ్యతను అప్పగించింది. నమ్మకానికి దక్కిన గుర్తింపు, పార్టీ పట్ల విధేయతగా ఉంటూ, కార్యకర్తలకు అండగా ఉంటున్నందుకు గాను ఈ పదవి దక్కినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ సందర్భంగా మామిళ్ళ సురేష్ మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు, ముఖ్య నాయకులకు, తన వెన్నంటి ఉన్న 31వ డివిజన్ కార్యకర్తలకు మామిళ్ళ సురేష్ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తు కార్యాచరణ, పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. మామిళ్ళ సురేష్ జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఎంపికవ్వడం పట్ల 31వ డివిజన్ నాయకులు, న్యూ శాయంపేట ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయన నియామకం పట్ల పలువురు నాయకులు ఆయన నివాసానికి చేరుకుని శుభాకాంక్షలు తెలియజేశారు.

# గాయపడిన యూసుబ్‌ను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

● త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష

**కల్లూరు, మన జనప్రగతి మే 03:** మున్సిపాలిటీ పరిధిలోని వెల్లంకి ఎస్టేట్‌కు చెందిన ఎస్‌కే యూసుబ్ ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడిన నేపథ్యంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పసుమర్తి చందర్ రావు ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. యూసుబ్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. 16వ వార్డ్ కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



PRINTER, PUBLISHER AND OWNED BY **YADATI VIVEKANANDA REDDY YADAV**, AND PRINTED AT M/S GOKUL PUBLICATIONS, # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), PUBLISHED AT # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), Editor : YADATI VIVEKANANDA REDDY YADAV, E-Mail :manajanapragathi@gmail.com, Cell : 8125555507 RNI No : - APTEL/2021/80174